TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY




మల్కాజిగిరి సంపుటి : 01 సంచిక : 71 ఆదివారం, ఏప్రిల్ 05, 2026 , పేజీలు - 08 వెల : 4/-

# ప్రభుత్వ బడుల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ

## ప్రైవేట్ మాదిరిగా రవాణా సౌకర్యం



**హైదరాబాద్ :** ప్రభుత్వం విఫలమైనందుకే తల్లిదండ్రులు పిల్లలను ప్రైవేట్ విద్యాసంస్థలకు పంపిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. విద్య అందరికీ అందుబాటులో ఉన్నప్పటికీ నాణ్యత ఉండటం లేదన్న సీఎం రేవంత్ రెడ్డి, ఆరో తరగతి విద్యార్థులు మూడో తరగతి పుస్తకం చదవలేక పోతున్నారన్నారు. పట్టాలు తప్పిన విద్యా వ్యవస్థను గాడిన పెట్టేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ ప్రయత్నించాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రవాణా సదుపాయం కల్పించనున్నట్లు చెప్పారు. ఏఐ సునామీతో వైట్ కాలర్ ఉద్యోగాలు పోతున్నందున, ప్రత్యామ్నాయంగా మరిన్ని బ్లూ కాలర్ జాబ్‌లు సృష్టించాలన్నారు.

**వైట్ కాలర్ ఉద్యోగాలకు ప్రత్యామ్నాయంగా :** విద్యపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విద్యార్థిపై రూ.లక్ష 8 వేలు ఖర్చు చేస్తోందని, బడ్జెట్‌లో 8.3 శాతం నిధులు కేటాయించిందని సీఎం వివరించారు. అయితే విద్య అందరికీ అందుబాటులో ఉన్నప్పటికీ నాణ్యత లోపించిందని ముఖ్యమంత్రి అన్నారు. ఏఐ తుపానులో వైట్ కాలర్ జాబ్‌లు పోతున్నాయని, దేశ భవిష్యత్తు, ఆర్థిక వ్యవస్థ ప్రమాదం వైపు వెళ్తోందన్నారు. రాష్ట్రంలో ఏటా లక్ష 10 వేల మంది ఇంజినీరింగ్ పూర్తి చేస్తున్నప్పటికీ, సర్టిఫికెట్‌కు తగిన అవగాహన ఉండటం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. "ఈ రోజుల్లో పిల్లలకు రెండేళ్లు రాకముందే తల్లిదండ్రులు పాఠశాలలకు పంపిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో నర్సరీ, యూకేజీ, ఎల్‌కేజీ వ్యవస్థ లేదు. ఐదు సంవత్సరాలు నిండిన తర్వాత ఒకటో తరగతి నుంచే చేర్చుకుంటున్నారు. ఉపాధి హామీ కూలీల నుంచి కార్మికుల వరకు పిల్లల్ని నర్సరీ, ఎల్?కేజీ పంపించాలన్న తాపత్రయంతో వారు ప్రైవేట్ స్కూల్స్ వైపు ప్రయాణం చేస్తున్నారు.వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ ప్రారంభించనున్నాం" – రేవంత్ రెడ్డి, తెలంగాణ సీఎం

**సర్వేలో ఏం తెలిసిందంటే? :** ప్రభుత్వ పాఠశాలల్లోని ఆరో తరగతి విద్యార్థుల్లో మూడో తరగతి పుస్తకం చదవలేకపోతున్నట్లు సర్వేలో తేలిందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ ఎక్కడ గాడి తప్పింది ఎలా విఫలమైందో రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాలని ముఖ్యమంత్రి కోరారు. వెనకబాటుతనానికి కారణం చదువులేక పోవడమేనని, పేదరికం కాదని ఇటీవల రాష్ట్రంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో తేలిందని సీఎం తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నామన్నారు. ప్రైవేట్ స్కూళ్ల తరహాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రవాణా ఏర్పాట్లు చేయనున్నట్లు సీఎం చెప్పారు. ఇబ్రహీంపట్నంలో ఏవీఎన్ లేక్‌ఫీల్డ్ గ్లోబల్ స్కూల్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిం చారు.

**ప్రపంచాన్ని శాసించే పరిస్థితి రావాలి :** చదువుల కోసం విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా దేశంలోనే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యా సంస్థలు వస్తున్నాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రపంచంలో ఎక్కడ మంచి విద్యా సంస్థ ఉన్నా, మన దేశానికి పిలుస్తామన్నారు. భారతదేశ యువత ప్రపంచాన్ని శాసించే పరిస్థితి రావాలని కిషన్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఏవీఎన్ విద్యా సంస్థల ఛైర్మన్, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు."ఇతర దేశాలకు సంబంధించిన వారు ఇప్పటికే ఇండియాకు వచ్చి చదువుకుంటున్నారు. చాలా వరకు మధ్య తరగతి కుటుంబం అప్పు చేసి, ఆస్తులు అమ్ముకుని ఇతర దేశాలకు చదువు కోసం పంపిస్తున్నారు".

### మైనారిటీలపై దాడి చేస్తున్న వారితో

## కేరళ సీఎం విజయన్‌కు సంబంధాలు



**కేరళ :** దేశంలోని ఇతర ప్రాంతాలలో మైనారిటీలపై దాడి చేసే వ్యక్తులతో కేరళ ముఖ్యమంత్రి పినర యి విజయన్‌కు సంబం ధాలున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. తన ఎన్నికల ప్రచారంలో శబరిమల అంశం గురించి ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడలేదని విమర్శించారు. బీజేపీ–ఎల్‌డీఎఫ్ మధ్య పొత్తు ఉందని అన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఎల్‌డీఎఫ్‌లో ఎవరూ ఉండరని పేర్కొన్నారు. సీపీఎం పార్టీ తన ప్రధాన సిద్ధాంతంపై రాజీ పడుతోందని విమర్శించారు. కేరళలోని అలప్పుజలో జరిగిన బహిరంగ సభలో ఈ మేరకు ఎల్‌డీఎఫ్, బీజేపీపై రాహుల్ మండిపడ్డారు.

**మేము విభేదించే భావజాలానికి అండగా లెఫ్ట్ ఫ్రంట్ :** రాహుల్‌అలాగే తనతో వేదిక పంచుకున్న మాజీ సీపీఎం నాయకుడు జి. సుధాకరన్ గురించి రాహుల్ గాంధీ ప్రస్తావించారు. "ఈ వేదికపై ఒక మాజీ సీనియర్ వామపక్ష నాయకుడు (సుధాకరన్‌ను ఉద్దేశించి) ఉన్నారు. ఆయన ఇక్కడ కూర్చోవడానికి ఒక కారణం ఉంది. ఆయన ఆలోచనలు అకస్మాత్తుగా మారిపోలేదు. ఒక రాజకీయ పార్టీలో చాలా ఏళ్లు పనిచేశారు. సుధాకరన్ అవకాశవాదంతో ఇక్కడికి కాలేదు. ఎల్‌డీఎఫ్‌లో ఏదో మార్పు జరగడం వల్లే ఇక్కడ ఉన్నారు. ఎల్‌డీఎఫ్ చాలా ఏళ్లుగా మాకు ప్రత్యర్థిగా ఉంది. మేము వారితో పోరాడాం. ఇకపైనా పోరాడుతూనే ఉంటాం. కానీ చాలా ఏళ్లుగా మేము విభేదించే కొన్ని భావజాలాలకు వారు అండగా నిలబడ్డారు. " అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.'బీజేపీ, ఆర్ఎస్ఎస్, సీపీఎం మధ్య ఉన్న బంధం ప్రజలకు తెలుసు'ఎల్‌డీఎఫ్‌ను ఒక అదృశ్య హస్తం (బీజేపీ, మోదీని ఉద్దేశించి) నడిపిస్తోందని, అదే సీపీఎంలోని నాయకులను, కార్యకర్తలను కలవరపెడుతోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆ అదృశ్య హస్తం మతతత్వమైనదని విమర్శించారు.

### క్యాతనపల్లి, ఇబ్రహీంపట్నం

# బీఆర్ఎస్ కైవసం


▪ **ఖానాపూర్ ఎన్నిక వాయిదా**




**హైదరాబాద్, ఏప్రిల్ 4:** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడిన నాటి నుంచి ఎంతో ఉత్కంఠ రేపిన మూడు మున్సిపాలిటీల్లో రెండింటి లెక్క తేలింది. క్యాతనపల్లి, ఇబ్రహీంపట్నం, ఖానాపూర్ మున్సిపాలిటీలను కైవసం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు అన్ని రకాల ప్రయత్నాలు చేశాయి. కౌన్సిలర్లను తమ వైపు తిప్పుకునేందుకు ఏం చేయాలో అవన్నీ చేశాయి. కొనుగోళ్లు, కిడ్నాప్‌లు, కేసులు, ధర్నాలు, నిరసనలతో రాజకీయాన్ని రక్తికట్టించాయి. ఎన్నికల ఫలితాలు వెలువడిన ఫిబ్రవరిలోనే జరగాల్సిన ఈ 3 మున్సిపాలిటీల చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక.. దాదాపు నెలన్నర తరువాత ఎట్టకేలకు నేడు(శనివారం) జరిగింది. ఈ ఎన్నికల్లో రెండు మున్సిపాలిటీలను ప్రతిపక్ష బీఆర్ఎస్ కూటమి కైవసం చేసుకోగా.. ఖానాపూర్‌లో ఇంకా టెన్షన్ వాతావరణమే నెలకొంది.క్యాతనపల్లి బీఆర్ఎస్–సీపీఐ కైవసం.మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పీఠాన్ని బీఆర్ఎస్–సీపీఐ కూటమి కైవసం చేసుకుంది. చైర్ పర్సన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ గుడిసెల సంధ్యారాణిని ఎన్నుకోగా.. వైస్ చైర్ పర్సన్‌గా సీపీఐ అభ్యర్థి సరితను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరోవైపు సరిపడా బలం లేని కారణంగా చైర్మన్ ఎన్నికకు కాంగ్రెస్ దూరంగా ఉంది.క్యాతనపల్లి మున్సిపాలిటీని కైవసం చేసుకోవడానికి 13 మంది సభ్యుల మద్దతు అవసరం. ఇక్కడ బీఆర్ఎస్–సీపీఐ లకు 14 మంది సభ్యుల బలం ఉంది. ఎక్స్‌అఫిషియో సభ్యులతో కలిపి కాంగ్రెస్‌కు 10 మంది మద్దతు ఉంది. దీంతో చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవడానికి అవసరమైన మెజారిటీ లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికకు దూరంగా ఉంది.ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్–బీజేపీ కైవసం.. ఇబ్రహీంపట్నంలోనూ ఇదే సీన్ రిపీట్ అయింది. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ.. బీజేపీతో కలిసి ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంది. చైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి టేకుల సుదర్శన్ రెడ్డిని ఎన్నుకోగా.. వైస్ చైర్‌పర్సన్‌గా బీజేపీ అభ్యర్థి శ్యామలను ఎన్నుకున్నారు.నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీలో మాత్రం ఇంకా ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. బీజేపీ కూటమి – కాంగ్రెస్ మధ్య వివాదం నేపథ్యంలో ఖానాపూర్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక రేపటికి(ఆదివారం) వాయిదా పడింది. ఈ మేరకు అధికారులు ప్రకటన విడుదల చేశారు.

### బుషెహర్ అణుకేంద్రం

## లక్ష్యంగా దాడి



**ఇరాన్, ఇజ్రాయెల్:** అమెరికా మధ్య యుద్ధం 36వ రోజుకు చేరినా, ఇప్పుడు ముగుస్తుందో తెలియడం లేదు. రెండు వర్గాలు పరస్పరం భీకర దాడులు చేసుకుంటున్నాయి.బుషెహర్ అణు కేంద్రానికి సమీపంలో వైమానిక దాడి జరిగిందని ఇరాన్ అణు సంస్థ శనివారం వెల్లడించింది. ఈ దాడిలో ఒక గార్డు మృతి చెందగా, పక్కనే ఉన్న భవనం దెబ్బతిందని పేర్కొంది. పశ్చిమాసియా ఉద్రిక్తతలు మొదలైనప్పటి నుంచి ఈ అణుకేంద్రంపై దాడి జరగడం ఇది నాలుగోసారి కావడం గమనార్హం.సౌదీలోని అమెరికన్ రాయబార కార్యాలయంపై ఇరాన్ క్షిపణిదాడులు చేసింది. దీంతో అమెరికన్ ఎంబసీలోని మూడు అంతస్తులు తీవ్రంగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఇరాన్ దాడుల్లో కువైట్?లోని అమెరికన్ స్థావరంలో ఉన్న చినూక్ హెలికాప్టర్ ధ్వంసమైంది.

# బాసర ఆలయ అభివృద్ధి

## అద్భుతంగా ఉండాలి

**- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం**



**హైదరాబాద్, ఏప్రిల్ 4:** బాసర ఆలయ అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి(శనివారం) సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం. ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ, శాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి ఉండాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను, రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రోడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఆలయ పరిసరాల్లో ఈవీ వాహనాలను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా నిబంధనలు కఠినతరం చేయాలని ఆదేశించారు. తిరుమల తరహాలో అన్ని ఆలయాల పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నిబంధనలు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ సమావేశానికి మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ నెల 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. రూ.225 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

### ప్రైవేటు వ్యక్తులతో కలిసి సీఎం రేవంత్ భూములు

# దోచుకుంటున్నారు



**వరంగల్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆరు గ్యారెంటీలు, ఫీజురీయింబర్స్‌మెంట్ సహా పలు అంశాలపై సీఎంకు ప్రశ్నలు సంధించారు. తెలంగాణ ప్రజల సంపదను రేవంత్ రెడ్డి కొళ్లగొడుతున్నారని ఈటల రాజేందర్ ఆరోపణలు గుప్పించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల కోసం రాష్ట్ర ప్రజల సంపదను తరలిస్తున్నారని మండిపడ్డారు.తెలంగాణ ఎన్నికల వేళ ఆరు గ్యారంటీలు– 66 హామీల పేరుతో ప్రజలను ఆయన మోసం చేశారని ఎంపీ ఈటల ఆగ్రహించారు. రాష్ట్ర ప్రజానీకం గంపెడు ఆశలతో కాంగ్రెస్‌కు అధికారం కట్టబెడితే.. చట్ట సభల్లో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వ్యక్తిగత దూషణలతో కాలం వృథా చేశారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 నుంచి ఫీజురీయింబర్స్ మెంట్ ఇవ్వలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో రూ.600 కోట్లు మాత్రమే విడుదల చేసిందని ధ్వజమెత్తారు. పేద విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి సర్కార్ చెలగాటం ఆడుతోందని ఆగ్రహించారు ఈటల.రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలు ఎలా సాధ్యమవుతుందని ఎన్నికల వేళ అగినప్పుడు.. తాను చేసి చూపిస్తానని రేవంత్ ప్రగల్భాలు పలికారని చెప్పారు. ఇప్పుడు హామీలు అమలు చేయకుండానే చేసినట్లు చెప్పుకుంటున్నారని విమర్శించారు. వేల కోట్ల విలువ చేసే భూములను ప్రైవేట్ వ్యక్తులతో కలిసి సీఎం రేవంత్ అమ్ముకుంటున్నారంటూ ఎంపీ ఈటల రాజేందర్ సంచలన ఆరోపణలు చేశారు.

### తెలంగాణ వైఫల్యాలే కేరళలో


# చెబుతారా



**హైదరాబాద్ :** కేరళ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భారతీయ జనతా పార్టీపై చేస్తున్న విమర్శలను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. తెలంగాణలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు కేరళకు వెళ్లి లేని గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదమని ఆయన మండిపడ్డారు. తెలంగాణలో ఏ ఒక్క హామీని కూడా సరిగ్గా నెరవేర్చని రేవంత్‌రెడ్డి, కేరళలో ఏ మొహం పెట్టుకొని ప్రచారం చేస్తున్నారని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ విధంగానైతే అబద్ధపు మాటలతో ప్రజలను నమ్మించారో, ఇప్పుడు రేవంత్‌రెడ్డి కూడా అదే బాటలో నడుస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శిం చారు. బీసీలకు బీజేపీ అన్యాయం చేసిందని రేవంత్ అనడం సరికాదని, అసలు దశాబ్దాల కాలంగా బీసీల సంక్షేమాన్ని విస్మరించింది కాంగ్రెస్ పార్టీయేనని ఆయన గుర్తు చేశారు. బీసీల కోసం కాంగ్రెస్ ఏం చేసిందో రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలైపోయాయని కేరళలో రేవంత్‌రెడ్డి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, భవిష్యత్తులో మన రాష్ట్రంలో కూడా ఇలాగే మాయమాటలు చెబుతారని కిషన్‌రెడ్డి హెచ్చరించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ, పొరుగు రాష్ట్రాల్లో గొప్పలు చెప్పు కోవడం ప్రజలను వంచించడమేనని ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్ వైఫల్యాలను కప్పి పుచ్చుకోవడానికే రేవంత్ ఇలాంటి తప్పుడు ఆరోపణలుచేస్తున్నారనికిషన్‌రెడ్డిస్పష్టం చేశారు.

### అమరావతిపై చంద్రబాబు నజర్

## రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టీకరణ!



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు అధికారులను మరియు నిర్మాణ సంస్థల ను ఆదేశించారు. శనివారం తన క్యాంప్ కార్యాలయంలో మంత్రి నారాయణ, సీఆర్డీఏ అధికారులతో కలిసి ఆయన ఒక ముఖ్యమైన సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం రాజధానిలో సుమారు రూ. 57,821 కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయని, వీటిని నిర్ణీత సమయంలో పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.రాజధానిలో అతి ముఖ్యమైన అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం వంటి భవనాలతో పాటు రోడ్లు, డ్రైనేజీ పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సీఎం సూచించారు. గతంలో ఆగిపోయిన పనులకు సంబంధించి ఉన్న సమస్యలన్నీ పరిష్కారమ య్యాయని, సీఆర్డీఏ ఇప్పటికే కొత్త టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి పనులను అప్పగించి ందని ఈ సమావేశంలో చర్చించారు. పనుల వేగం పెంచేందుకు ప్రస్తుతం ఉన్న 20 వేల మంది కార్మికుల సంఖ్యను మరింత పెంచుకో వాలని ముఖ్యమంత్రి సూచించారు.నిర్మాణ సంస్థల ప్రతినిధులతో మాట్లాడిన ముఖ్యమం త్రి, రాజధాని నిర్మాణాన్ని కేవలం ఒక కాంట్రాక్ట్ పనిలా చూడవద్దని కోరారు. ఒక అద్భుతమైన నగరాన్ని నిర్మిస్తూ మీరు చరిత్రలో భాగస్వాములు అవుతున్నారని, దీనిని ఒక గొప్ప అవకాశంగా భావించాలని అన్నారు. అమరావతిని భవిష్యత్ తరాల కోసం ఒక 'ఫ్యూచర్ సిటీ'గా మార్చాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన గుర్తు చేశారు. నిర్మాణాల్లో అత్యాధునిక సాంకేతికతను మరియు గ్రీన్ ఎనర్జీని ఉపయోగించాలని సూచించారు.ప్రతి పనిలోనూ నాణ్యత చాలా ముఖ్యమని, అందులో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని చంద్రబాబు నాయుడు గారు హెచ్చరించారు. వారం మరియు నెలవారీ లక్ష్యాలను పెట్టుకుని పనులు పూర్తి చేయాలని, ముఖ్యంగా వర్షాకాలం రాకముందే కీలక పనులను పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. తక్కువ ఖర్చుతో అద్భుతమైన ఫలితాలు వచ్చేలా వినూత్న ఆలోచనలతో ముందుకు సాగాలని ఆయన నిర్మాణ సంస్థలకు దిశానిర్దేశం చేశారు.

ఆదివారం, ఏప్రిల్ 05, 2026

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# ఇంటింటికిప్రజా సమస్యలు పరిష్కరించాలి ,సిపిఐ,

**నమస్తే భారత్,,,4=4=2026=నారాయణపేట జిల్లామక్తల్ లోని** ప్రజా సమస్యలు పరిష్కరించాలని నిరుపేదలైనటువంటి వారందరికీ ఇళ్ల స్థలాలు ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వము ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నారాయణపేట జిల్లా కార్యదర్శి టి నర్సింలు అన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈరోజు మక్తల్ పట్టణంలోని ఎల్లమ్మ కుంట వీధిలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ ప్రాంతంలో ఉన్న వారందరికీ చాలామందికి ఇళ్ల స్థలాలు లేవని ఇళ్ల స్థలాలు ఉన్న ఇల్లు రాలేదని పెన్షన్స్ రాలేదని వారన్నారు రాష్ట్ర ప్రభుత్వము పేద ప్రజలందరి గుర్తించి వారందరికీ ఇళ్ల స్థలాలు ఎన్నో పెన్షన్స్ ఇవ్వాలి ప్రస్తుతము కేంద్ర ప్రభుత్వము కార్పొరేటు శక్తులకు అనుకూలంగా ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్మికులకు రైతులకు



హక్కులను కాలరాసే విధంగా చట్టాలను తీసుకొని వస్తుంది నేడు దేశంలో నెలకొన్న పరిస్థితులలో కమ్యూనిస్టులు చేస్తున్న పోరాటాలను ప్రజలు ఆహ్వానిస్తున్నారు ఈ నేపథ్యంలో తెలంగాణలో ఇంటింటికి సిపిఐ లో భాగంగా పార్టీ కార్యకర్తలు మీ సహాయం కోరుతూ మీ వద్దకు వస్తున్నారు. శ్రేయోభిలాషులు వ్యాపారులు అందరూ తమ వంతుగా ప్రజా పోరాటాలకు పార్టీకి చేతనిచ్చి విరాళాలు ఇవ్వగలరని విజ్ఞప్తి ఇట్టి కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు సరోజమ్మ నారాయణమ్మ కొండయ్య పద్మ మా దేవమ్మ సుజాత నర్సింగమ్మ సుశీలమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది

# ఓదార్పును ఇవ్వాల్సిన సమయంలో విమర్శలు చేయడం భావ్యం కాదు

**- కాంగ్రెస్ పార్టీ తాడ్వాయి మండల మహిళా అధ్యక్షురాలు గొంది సరిత మాట్లాడారు**

**ములుగు జిల్లా (ప్రతినిధి)నమస్తే భారత్**

మేడారం గుడి ఆవరణలో సమ్మక్క తల్లి పూజారి సిద్ధబోయిన రమేష్ (రానా) కుమారుడు యువిన్ ప్రమాదవశాత్తుగా తీవ్రంగా గాయపడిన ఘటన ప్రతి ఒక్కరి హృదయాన్ని కలచివేసిందన్నారుఈ క్లిష్ట సమయంలో రమేష్ (రానా) కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న వేదనను మనం మాటల్లో వర్ణించలేమన్నారు ఈ సమయంలో ప్రతి ఒక్కరూ రమేష్ (రానా)కు ధైర్యం చెప్పి, వారి కుటుంబానికి అండగా నిలబడటం మన కర్తవ్యమన్నారుకానీ, ఇలాంటి సున్నితమైన అంశాన్ని కూడా ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నాయకులు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం నిజంగా బాధాకరమన్నారుమనుష్యత్వాన్ని పక్కనబెట్టి, బాధలో ఉన్న కుటుంబాన్ని ఓదార్చడం మానేసి, జరిగిన ఘటనకు మంత్రులను భాద్యులని చేసి, రాజకీయ విమర్శలతో ముందుకు రావడం సమాజానికి సరైన సందేశాన్ని ఇవ్వదన్నారుఇలాంటి సందర్భాల్లో



రాజకీయాలు చేయడం కన్నా, బాధితులకు మానసికంగా, ఆర్థికంగా, సామాజికంగా మద్దతు ఇవ్వడం ఎంతో అవసరమన్నారుమేడారం వంటి ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉన్న ప్రాంతాన్ని అభివృద్ధి చేసి, దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందన్నారుపంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ-శిశు సంక్షేమ శాఖల మంత్రి, మన అక్క సీతక్క వందల కోట్ల రూపాయలతో మేడారాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారుఒక దురదృష్టకర ఘటనను ఆధారంగా తీసుకుని దేవతలాంటి సీతక్కపై విమర్శలు చేయడం వారి అజ్ఞానాన్ని మాత్రమే కాకుండా బాధ్యతారాహిత్యాన్ని కూడా తెలియజేస్తుందన్నారుఇలాంటి విషాద సమయంలో మనందరం బాధిత కుటుంబానికి చేదోడువాదోడుగా ఉండాలని, రాజకీయాలు చేయడం మానుకోవాలని ప్రతిపక్ష పార్టీలకు సూచించారు

# మంత్రి పొంగులేటి పై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని మానుకోవాలి.

**- రెవెన్యూ మంత్రిపై దృశప్రచారం చేసిన బిఆర్ఎస్ నాయకులు తక్షణమే క్షమాపణలు కోరాలి**

**- పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వీర అభిమాని ధర్మసోత్ ఉపేందర్ నాయక్ డిమాండ్**

**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలో సోమవారం నాడు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాన్ని మానుకోవాలంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వీర అభిమాని ధర్మసోత్ ఉపేందర్ నాయక్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేద ప్రజల నాయకుడు ఏ ఆపద ఎదురైనా అన్నా అంటే నేనున్నా అనే గొప్ప మనసున్న మహారాజు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లాంటి గొప్ప నాయకుడి పై బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసే కుట్రల్లో వాస్తవం లేదు. ఇదంతా బిఆర్ఎస్ పార్టీ నాయకులు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై




బురదజల్లే ప్రయత్నంలోనే భాగమని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాల వ్యవధిలో ఏ నిరుపేద కుటుంబానికి అయినా రేషన్ కార్డు ఇవ్వలేదు. అదే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన వచ్చిన వెంటనే నూతన రేషన్ కార్డుల కొరకు నిరంతర ప్రక్రియగా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేద ప్రజల కొరకు చేసే గొప్ప పనులను చూసి ఓర్వలేక బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు, కేటీఆర్ నిండు అసెంబ్లీలో అబద్దాలకోరు అసత్య ప్రచారం చేసిన బిఆర్ఎస్ నాయకులకు తగిన బుద్ధి చెప్పాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వీర అభిమాని ధర్మసోత్ ఉపేందర్ నాయక్ తెలియజేశారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై చేసిన తప్పుడు ప్రచారాన్ని తక్షణమే మాజీ మంత్రి హరీష్ రావు క్షమాపణ కోరాలి. అంతేకాకుండా మాజీ మంత్రి హరీష్ రావు కేటీఆర్ లను పాలేరులో అడుగు కూడా పెట్టనివ్వం, తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరించారు. మరోసారి రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై ఎటువంటి తప్పుడు దుష్ప్రచారం చేస్తే ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన బిడ్డలందరూ కలిసి పాతాళములోతొక్కుతామని తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.


# బీసీల లెక్కలు తేల్చాల్సిందే - మాజీ ఎంపీ హనుమంత రావు

**బీసీలు రాజకీయంగా,ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలి - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**"జన గణన సెన్సెస్" పై మాజిగూడ ప్రెస్ క్లబ్ లో రాజకీయ పార్టీలు కుల సంఘాలు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే**

**నమస్తే భారత్ షాద్ నగర్04** :కేంద్ర ప్రభుత్వం చేపట్టదలచిన డిజిటల్ సెన్సెస్ ప్రక్రియపై మాజీ రాజ్యసభ సభ్యుడు వీహెచ్ హనుమంత రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దేశంలో కుల గణన నిర్వహించే సమయంలో కేవలం ఎస్సీ, ఎస్టీల వివరాలు మాత్రమే సేకరిస్తూ ఓబీసీలను విస్మరించడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. ఓబీసీలు కూడా దారిద్ర్యరేఖకు దిగువన మగ్గుతున్నారని, వారి ఆర్థిక, సామాజిక స్థితిగతులతో కూడిన వివరాలను సేకరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. కేవలం హిందువుల ఓట్లతో గెలవాలని చూస్తున్న బీజేపీకి, ఓబీ ప్రయోజనాలు పట్టవా అని ఆయన నిలదీశారు. ఈ సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.బీసీ లు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని కోరారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ ఫలాలు అందాలంటే రాజ్యంగ బద్దంగా రిజర్వేషన్ సాధించాల్సిన అవసరం ఉండాలని పేర్కొన్నారు. అన్ని బిసి సంఘాలు సంఘటితంగా పని చేస్తేనే మన హక్కులను సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ హనుమంతరావు,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్, విశ్రాంత ఐఏఎస్ అధికారి చిరంజీవి,ఇతర బీసీ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# లుక్కు కోసం కాదు లైఫ్ కోసం హెల్మెట్ పెట్టుకో పస్రా ఎస్సై తాజుద్దీన్

**- హెల్మెట్ ధరించడం అనేది ఒక చట్టం మాత్రమే కాదు అది మన జీవితాన్ని కాపాడే ఒక కవచం**




**ములుగు జిల్లా(ప్రతినిధి)నమస్తే భారత్** రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు పోతూ ఉన్న నేపథ్యంలోపస్రా ఎస్సై తాజుద్దీన్ ఈ నినాదం ద్వారా ప్రజలకు సందేశం ఇస్తున్నారు లుక్కు కోసం కాదు లైఫ్ కోసం హెల్మెట్ పెట్టుకో" అనే ఈ నినాదం హెల్మెట్ ధరించడం యొక్క ఉద్దేశ్యాన్ని స్పష్టంగా తెలియజేస్తుందిహెల్మెట్ ధరించడం వలన మన ప్రాణాలను కాపాడుకోవచ్చు రోడ్డు ప్రమాదాలలో తలకు తగిలే గాయాల వలన మరణాలు సంభవిస్తాయి. హెల్మెట్ ధరించడం వలన ఈ ప్రమాదాల నుండి మనలను రక్షించుకోవచ్చుకాబట్టి మన జీవితాన్ని కాపాడుకోవడానికి మన కుటుంబం కోసం హెల్మెట్ ధరించడం ఒక బాధ్యతగా భావిద్దామని తెలిపారుద

# హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి..

**జక్లేర్ ఉపమండల హిందూ సమ్మేళన కమిటీ కోశాధికారి రాఘవేందర్ గౌడ్.**



**నమస్తే భరత్,,4/4/2026/నారాయణపేట జిల్లామక్తల్ మండలం**

హిందూ సమాజాన్ని చైతన్యపరిచి భారత్ ను విశ్వగురు స్థానంలో నిలుపాలని ఉద్దేశంతో జక్లేర్ లో ఏప్రిల్ 5న జరుపబోయే హిందూ మహాసమ్మేళనాన్ని జక్లేర్ ఉప మండలంలోని గుడిగండ్ల, జవలాపూర్ మాధన్ పల్లి, సామాన్ పల్లి, రామసముద్రం, జక్లేర్, మంతన్ గౌడ్, గొల్లపల్లి, టేకులపల్లి,కాచివార్, నర్సిరెడ్డిపల్లి గ్రామాల ప్రజలు కుటుంబ సమేతంగా హాజరై హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన కమిటీ నాయకులు నర్సిరెడ్డి గారు, కావలి వెంకటేష్, రాజశేఖర్ రెడ్డి,శ్రీనివాస్,విష్ణువర్ధన్ రెడ్డి,వేరేశ్వర్ రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులను.. సామాజిక మాధ్యమాలు, దురలవాట్ల నుంచి కాపాడుకోవడంతోపాటు.







**షాపూర్ :** వారికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నుంచి కూడా రక్షించుకోవాలి" అని రచయిత, సీనియర్ జర్నలిస్టు, నిత్య జనగణమన రూపకర్త నేలంటి మధు అన్నారు. షాపూర్ నగర్ డివిజన్, హెచ్ మ్ టి సొసైటీ కమ్యూనిటీ హాల్ లో శారదా విద్యా భవన్ హై స్కూల్, ప్రాథమిక విద్యార్థుల స్నాతకోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అయన మాట్లాడుతూ.. సామాజిక మధ్యమాల ప్రభావం పిల్లల పైనే కాకుండా పెద్దలపై కూడా పడుతోంది అన్నారు. విద్యార్థు నేర్చుకోవడంలో, ఉన్నత స్థానానికి ఎదగడంలో ఉపాధ్యాయుల పాత్ర ఒక్కటే కాదు, తల్లి తండ్రులు, సమాజం పాత్ర ఘణనీయంగా ఉంటుందని, కాబట్టి వారి కోసం మనం నేర్చుకొని చెప్పాల్సిన బాధ్యత ఉంది అన్నారు. వేసవి సెలవులను నైపుణ్యాలు పెంచుకోడానికి ఉపయోగించుకోవాలి అని సూచించారు. కార్యక్రమంలో ప్రపంచ మానవ హక్కుల సమితి జాతీయ డైరెక్టర్ మధుబాబు చికిలే, తెలంగాణ సెన్సార్ బోర్డు సభ్యురాలు షాలిని జాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిదిరాల భూపాల్ రెడ్డి, కరెస్పాండెంట్ శ్రీమతి ఇందిరా దేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## కేసీఆర్ కార్యాలయం విధ్వంసం..కాంగ్రెస్ అరాచక పాలనకు అద్దం : పల్లె రవి కుమార్ గౌడ్



హైదరాబాద్ : బీఆర్ఎస్ అధినేత , తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వెల్ క్యాంపు కార్యాలయం విధ్వంసం కాంగ్రెస్ అరాచక పాలనకు అద్దమని రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్ (ఆరోపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడిని ఆయన ఖండించారు. కాంగ్రెస్ గూండాల దాడి అధికార దురహంకారమేనని ఆరోపించారు.రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక పాలనకు అద్దం పడుతున్నదని దుయ్యబట్టారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ధ్వంసం చేయడం అంటే ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడమేనని అన్నారు. ప్రభుత్వ ఆస్తులకు రక్షణ లేకపోతే సామాన్యులకు రక్షణ ఎక్కడ ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు.అధికారం కోసం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతగాక రేవంత్ రెడ్డి ప్రభుత్వం దౌర్జన్యకాండకు పాల్పడుతున్నదని మండిపడ్డారు. దౌర్జన్యాలు, అణచివేతలు, దాడులతో అవుతుందని పేర్కొన్నారు.

# పోలీస్ మామలు పేరుతో వాట్సాప్ గ్రూప్.. ఎస్సై ఇచ్చిన ట్విస్ట్‌తో మారిన సీన్


హైదరాబాద్ : డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల నుంచి తప్పించుకునేందుకు “పోలీస్ మామలు” పేరుతో ఏర్పాటు చేసిన ఓ వాట్సాప్ గ్రూప్ ఇప్పుడు బట్టబయలైంది. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ ఓ వ్యక్తి ఫోన్ చెక్ చేయడంతో ఈ వాట్సాప్ గ్రూప్ వెలుగులోకి వచ్చింది .గోదావరిఖని పట్టణంలో ఎక్కడ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్న్నా?నారు? ఎక్కడ వాహనాలను ఆపి తనిఖీలు చేస్తున్నారనే విషయాన్ని గ్రూప్ సభ్యులు అందులో ఎప్పటికప్పుడు పంచుకుంటున్నారు. దీనిద్వారా వాహనాల తనిఖీల నుంచి తప్పించు కుంటున్నారు. ఈ వాట్సాప్ గ్రూప్ గురించి తాజాగా పోలీసులు గుర్తించారు. అంతేకాదు ఆ గ్రూప్‌లో 1024 సభ్యులు ఉన్నారు. దీంతో ఆ గ్రూప్ గురించి పూర్తి వివరాలు తెలుసుకునేందుకు ఎస్సై స్వయంగా ఆ గ్రూపులో జాయిన్ అయ్యారు.పోలీస్ మామలు గ్రూపులో ఎస్సై జాయిన్ అయ్యాడనే విషయం తెలియగానే.. ఆ గ్రూప్‌లోని సభ్యులు ఒక్కొక్కరుగా గ్రూప్‌ను వీడటం మొదలుపెట్టారు.



ఈ నేపథ్యంలోనే స్పందించిన ఎస్సై ఒక వీడియో తీసి అదే వాట్సాప్ గ్రూప్‌లో షేర్ చేశారు. ‘మీ ఫోన్ నంబర్లు అన్నీ సేవ్ చేసుకున్నా. త్వరలోనే మీ అందరికీ కౌన్సిలింగ్ ఏర్పాటు చేస్తా’ అంటూ ఒక వీడియోను వాట్సాప్ గ్రూప్‌లో పెట్టారు.
ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# నేడే ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక.. జోగు రామన్న ముందస్తు అరెస్టు జీశీస్త్రబ


ఆదిలాబాద్ :ఆదిలాబాద్ జిల్లాలో రాజకీయాలు ఉద్రిక్తంగా మారాయి. జిల్లావ్యాప్తంగా బీఆర్ఎస్ నాయ కులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేస్తు న్నారు. మాజీ మంత్రి జోగు రామన్నతో పాటు జిల్లాలోని ఇతర బీఆర్ఎస్ నాయకులను సైతం అదుపులోకి తీసుకున్నారు.రేపు జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేస్తున్నారు. ఇదే సమ యంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ఇవాళ జరగనుంది. ఈ ఎన్నికలలకు పరిశీల కులిగా జోగు రామన్న వ్యవహరిస్తుండగా.. పోలీసులు ఆయన్ను ముందస్తుగా అరెస్టు చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా



మారింది. పోలీసుల చర్యలను బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నారు. ప్రభుత్వం అన్ని రకాలుగా నిర్బంధాలకు గురి చేసినా.. తాము ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉం టామని స్పష్టం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి హోంశాఖను తన దగ్గర ఉంచుకుని ప్రశ్నించే గొంతులను అక్రమంగా అరెస్టులు చేయిస్తు న్నారని జోగు రామన్న విమర్శించారు. ప్రజా స్వామ్యబద్ధంగా జరగాల్సిన ఖానాపూర్ మున్సి పల్ చైర్మన్ ఎన్నికలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దాహంతో ప్రభావితం చేస్తోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికమని అన్నారు. ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక బీఆర్ఎస్‌కు అన్నారు.

## గజ్వేల్‌లో కేసీఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కాంగ్రెస్ గూండాల దాడి.. ఖండించిన బీఆర్ఎస్ నాయకులు

గజ్వేల్ : అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విధ్వంసమే పరామవధిగా కొనసాగుతున్న కాంగ్రెస్ నాయకుల దాడి ఈసారి బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి చేశారు. గజ్వేల్ క్యాంపు కార్యాలయంలోకి చొరబడ్డ కాంగ్రెస్ కార్యకర్తలువిధ్వంసం సృష్టించారు.తెలంగాణ పర్యాటకం
కేసీఆర్ క్యాంపు కార్యాలయం ప్రభుత్వ ఆస్తి, దానిని ధ్వంసం చేయడం అంటే ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడమేనని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతగాక ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తోందని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి క్యాంపు కార్యా



లయం మీద ఇలాంటి చర్యలకు పాల్పడితే ఇక సామాన్యులకు రక్షణ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన దుండగులను గుర్తించి, కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో పోలీసులు అలసత్వం వహించడం గర్హనీయమని పేర్కొన్నారు.


## మాజీ మంత్రి జోగు రామన్న ముందస్తు అరెస్ట్



ఆదిలాబాద్ : ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా మాజీ మంత్రి , నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి జోగు రామన్న పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఆదిలాబాద్‌లోని మాజీ మంత్రి ఇంటికి వెళ్లిన పోలీసులు హౌస్ అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి హోం శాఖను తన ఆధీనంలో ఉంచుకొని ప్రశ్నించే గొంతులను అక్రమ అరెస్టులు చేయించి జైలుకు పంపడమే లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సిన ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నికను కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దాహంతో బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజస్వామికమని మండిపడ్డారు.
ఖానాపూర్ నియోజకవర్గ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక బీఆర్ఎస్‌కు అనుకూలంగా మారడంతో కుట్రా పూరిత చర్యలకు దిగజారడం శోచనీయమని ఆరోపించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నియమాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఉల్లంఘిస్తుందని విమర్శించారు. ప్రజాస్వామ్యంగా జరగాల్సిన ఎన్నికలు పోలీసుల పహారా
మధ్య వారికి అనుగుణంగా మార్చుకునే కుతంత్రాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు
సిద్ధంగా ఉన్నారన్నారు.

# ఏపీ బాటలో తెలంగాణా: వాట్సప్ తో మీ అరచేతిలోనే ప్రభుత్వ సేవలు

హైదరాబాద్ :ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో సామాన్య ప్రజలకి ముఖ్యంగా పేద వర్గాలకి ప్రభుత్వ సౌకర్యాలు మరింత చేరువ అవుతున్నాయి. మీ సేవా కేంద్రాల వద్ద గంటల తరబడి సమయం వృథా చేసుకుంటూ..వేచి ఉండే అవసరం లేకుండా, కేవలం ఒక మెసేజ్ తో పనులు వెంటనే పూర్తయ్యే మంచి రోజులు వచ్చేశాయి. తెలంగాణా ప్రజలకు శుభవార్తఏపీ సర్కార్ బాటలోనే తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలను అందించే శుభవార్త చెప్పింది. డిజిటల్ సేవలను ప్రజలకు మరింత




చేరువ చేసేందుకు రేవంత్ సర్కార్ వేగంగా అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని సర్కార్ పాలనను పౌరుల అరచేతుల్లోకి తెచ్చేందుకు నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.
ఇంట్లో కూర్చునే సెల్‌ఫోన్ ద్వారానే ప్రభుత్వ సేవలుమీ-సేవ, ఇంటర్నెట్ సెంటర్ల చుట్టూ ఎవరూ తిరగాల్సిన అవసరం లేకుండా, ఇంట్లో కూర్చునే సెల్‌ఫోన్ ద్వారానే ప్రభుత్వ సేవ లను పొందేలా ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా, ప్రభుత్వం తన సేవలను వాట్సా ప్‌తో అనుసంధానం చేస్తోంది. తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలూ తమతమ పౌరుల కోసం వాట్సాప్ గవర్నెన్స్‌ను ఎలా అమలు చేస్తున్నాయో తెలుసు కుందాం.ఈ చాట్ బాట్ 580 కంటే ఎక్కువ సేవలుతెలంగాణ సర్కార్ 80969 58096 వాట్సాప్ నంబర్ తో ఈ సేవలను ప్రారంభించింది. దాదాపు 38 శాఖలకు చెందిన 580 కంటే ఎక్కువ సేవలను ఈ చాట్ బాట్ ద్వారా అందిస్తోంది. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల నుండి విద్యార్థుల హాల్ టికెట్ల వరకు అన్నీ సేవలూ ఇక్కడ లభిస్తాయి. ఇది సామాన్యుల విలువైన సమయం వృథా అవకుండా కాపాడటంతో పాటు.. వారి కష్టార్జితాన్ని ను కూడా ఆదా చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ నంబర్ చేస్తోంది.

# అమ్మకానికి నేషనల్ హైవే! సర్కారు భూమికి ‘పట్టా’ అభిషేకం

హైదరాబాద్ :ప్రభుత్వ రికార్డుల్లో అక్షర దోషం కాదు.. ఏకంగా అధికారిక భూములే మాయం! కంచే చేను మేసిన చందంగా, రక్షించాల్సిన రెవెన్యూ రికార్డులే భక్షకులకు వరంగా మారాయి. శ్రీశైలం జాతీయ రహదారిపై దళారుల ‘పట్టా’ భిషేకం జరుగుతోంది. సర్కారు సేకరించిన భూమి, రైతులకు పరిహారం ఇచ్చిన నేల.. ఇప్పు డు రియల్ మాఫియా చేతుల్లో కాసులు కురి పించే ‘బంగారు బాతు’గా మారింది. రంగారెడ్డి జిల్లాలో వెలుగు చూసిన ఈ భూ భాగోతం ఇప్పుడు సంచలనం రేపుతోంది!
మీరు కొంటున్న భూమి హైవే పక్కన ఉందా? రికార్డులు పక్కాగా ఉన్నాయని నమ్ముతున్నారా? అయితే ఆగండి.. మీరు కొనేది పట్టా భూమి కాదు, సాక్షాత్తూ జాతీయ రహదారిని కావచ్చు! అవును, రంగారెడ్డి జిల్లా కడ్తాల్ పరిధిలో దళారులు ఏకంగా ప్రభుత్వ హైవే భూములకే స్కెచ్ వేశారు. రికార్డుల గారడీతో, మ్యుటేషన్ లొసుగులతో అమాయక కొనుగోలుదారులను అప్పుల ఊబిలోకి నెడుతున్నారు. రెవెన్యూ అధికారుల కళ్లముందే జరుగుతున్న ఈ ‘మాయా’ జాలం వెనుక అసలు సూత్రధారులు ఎవరు?”శ్రీశైలం జాతీయ రహదారి విస్తరణ కోసం 2012లోనే ప్రభుత్వం కడ్తాల్, ఆమనగల్లు పరిధిలో సుమారు 200 ఎకరాల పట్టా భూములను సేకరించింది. రైతులకు నష్టపరిహారం కూడా చెల్లించింది. అయితే, నిబంధనల ప్రకారం ఈ భూములను రెవెన్యూ రికార్డుల్లో ‘నేషనల్ హైవే’ పేరిట మ్యుటేషన్ చేయాల్సి ఉండగా, అధికారులు ఆ పని చేయకుండా వదిలేశారు. దీనిని అదనుగా తీసుకున్న దళారులు, ఇప్పటికీ రైతుల పేరునే ఉన్న ఆ పాత రికార్డులను చూపిస్తూ అమాయక కొనుగోలుదారులకు గాలం వేస్తున్నారు. హైవే పక్కనే ఖాళీ స్థలం ఉందంటూ ప్రభుత్వ భూమినే ప్రైవేటు వ్యక్తులకు అంటగడ తున్నారు.ఈ కుంభకోణంలో రెవెన్యూ అధికారుల



నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. 2014లో జిల్లా విభజన సమయంలో మహబూబ్‌నగర్ నుండి రంగారెడ్డికి రికార్డులు మారే క్రమంలో డేటా మాయమైనట్లు తెలుస్తోంది. సేకరించిన 200 ఎకరాల్లో కేవలం 56 ఎకరాల వివరాలు మాత్రమే అందుబాటులో ఉండటం గమనార్హం. చిత్రం ఏమిటంటే.. ప్రభుత్వం సేకరించిన భూములకు ఇప్పటికీ పాత పట్టాదారులకే ‘రైతుబంధు’ అందుతోంది, పట్టాదారు పాసు పుస్తకాలు చలామణిలో ఉన్నాయి. కడ్తాల్ మండలంలోనే దాదాపు 58 ఎకరాల ప్రభుత్వ భూమి ఇంకా ప్రైవేటు కొనసాగుతోంది.

## క్యాతనపల్లిలో మున్సిపాలిటీ పీఠం దక్కించుకున్న బీఆర్ఎస్.. చైర్‌పర్సన్‌గా గొడిశెల సంధ్యారాణి ఎన్నిక



హైదరాబాద్ :కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా క్యాతనపల్లి మున్సిపాలిటీ పీఠాన్ని అధికారిక కాంగ్రెస్ పార్టీ దక్కించుకోలేకపోయింది. ము న్సిపల్ చైర్‌పర్సన్‌గా బీఆర్ఎస్ కౌన్సిలర్ గొడ ిశెల సంధ్యారాణి ఎన్నికయ్యారు. సీపీఐ మద్ద తుతో ఆమె మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికల్లో విజయం సాధించారు. ఇక బీఆర్ఎస్ మద్దతుతో సీపీఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరిత వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు.మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్, సీపీఐ పొత్తు పెట్టుకోగా, 22 వార్డులకుగాను 10 వా ర్డుల్లో బీఆర్ఎస్, 4 వార్డుల్లో సీపీఐ అభ్యర్థులు గెలుపొందారు. బీఆర్ఎస్-సీపీఐ కూటమికి స్పష్టమైన బలం ఉన్నది. కాంగ్రెస్ అభ్యర్థులు ఏడు స్థానాల్లోనే గెలిచారు. కానీ, మంత్రి వివేక్, కాంగ్రెస్ నేతల అరాచకాల వల్ల గతంలో చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక ప్రక్రియ నిలిచిపోయింది. చివరకు కోర్టు ఆదేశాలతో ఇవాళ క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికను నిర్వహించారు.ఇవాళ నిర్వహించిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికకు దూరంగా ఉన్నారు.


## మూసీ పరివాహక ప్రజలు తిరగబడాలి.. గెల్లు శ్రీనివాస్ పిలుపు



హైదరాబాద్ : మూసీ నదిని శుద్ధి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ తెలిపారు. కానీ మూసీ బ్యూటిఫికేషన్ పేరుతో రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని అనుకుంటున్నా డని విమర్శించారు. హైదరాబాద్‌లోని తెల గాణ భవన్‌లోని నిర్వహించిన బీఆర్ఎస్వీ సమా వేశంలో ఆయన మాట్లాడుతూ.. మూసీ పరివా హకంలో నివసిస్తున్న ప్రజలందరూ తిరగబ డాలని పిలుపునిచ్చారు.తెలంగాణ పర్యాట కంప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టులను కేసీఆర్ కట్టారని గెల్లు శ్రీనివాస్ తెలిపారు. రేవ ంత్ రెడ్డి మాత్రం కాంట్రాక్టర్లను పోషిం చడానికి ప్రాజెక్టులు కడుతున్నారని విమర్శించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను చైతన్యపరుస్తామని తెలిపారు. మూసీ పరివాహకంలో నివసిస్తున్న ప్రజలకు అండగా ఉంటామని పేర్కొన్నారు.ఒక్క ఇంటిని ముటుకున్న హైదరాబాద్‌లో తిరగనివ్వమని తుంగబాలు తెలిపారు. రేవంత్ రెడ్డి, మంత్రులను అడుగడుగునా చేశారు.

# కర్ణాటక టూర్ వెళ్లొద్దామా.. తక్కువ ధరకే బెస్ట్ టూరిస్ట్ స్పాట్స్ లో ఎంజాయ్..

కర్ణాటక:కర్ణాటకలో అనేక టూరిస్టు ప్రాంతాలు ఉన్నా యి. తెలుగు రాష్ట్రాలకు కర్ణాటక చాలా దగ్గ రగా ఉంటుంది. ప్రకృతి సౌందర్యం, చారిత్రక ప్రదేశాలు, ఆధ్యాత్మిక ప్రదేశాలకు నెలవుగా ఉంది. కర్ణాటకలో కూర్గ్, చిక్కమగళూరు లాంటి హిల్ స్టేషన్లు, హంపి, మైసూర్ లాంటి చారిత్రక ప్రదేశాలు ఉన్నాయి. అయితే తక్కువ ధరకే కర్ణాటక టూర్ వెళ్లొద్దామా..? పర్యట కుల కోసం తక్కువ ధరకే అద్భుతమైన ప్యాకే జీని



అందుబాటులోకి తీసుకొచ్చింది ఐఆర్సీటీసీ.ఈ టూర్ లో భాగంగా హైద రాబాద్ నుంచి తక్కువ ధరలోనే కర్ణాటకను చుట్టి రావొచ్చు. ప్రస్తుతం ఈ టూర్ ఏప్రిల్? 8, 15, 22, 29 అలాగే మే 6, 13, 20, 27 తేదీల్లో అందుబాటులో ఉంది. ఈ అద్భు తమైన టూర్ ప్యాకేజీ 5 రాత్రులు, 6 పగళ్లుగా కొనసాగుతుంది. ఈ టూర్ పర్యటకులను మంచి అనుభూతిని కలిగిస్తుంది. కాచిగూడ, జడ్చర్ల, గద్వాల్, మహబూబ్ నగర్, కర్నూల్ టౌన్, దోన్ రైల్వే స్టేషన్లలో ఈ రైలు ఎక్కే వీలు ఉంది.ఈ టూర్ లో భాగంగా కాచిగూడ నుంచి రైలు ప్రారంభం అవుతుంది. సాయంత్రం 7 గంటలకు రైలు ఉంటుంది. రాత్రంతా జర్నీ చేయాల్సి ఉంటుంది. అలా రెండో రోజు ఉదయం 9 గంటల వరకు మైసూర్ చేరుకు ంటారు. అక్కడి నుంచి వాహనాల్లో కూర్గ్ చేరుకుంటారు. కూర్గ్ నుంచి అబ్బే జలపాతాన్ని సందర్శిస్తారు. ఆ తర్వాత ఓంకారేశ్వర్ ఆలయం చేరుకుంటారు. మూడో రోజు ఉదయం తల కావేరి ఆలయాన్ని సందర్శిస్తారు. ఆ తర్వాత రాజా సీట్ ను సందర్శిస్తారు.

# కనెక్షన్ కావాలా ఈ నంబర్లకు కాల్ చేస్తే చాలు

**అమరావతి :**గృహావసర గ్యాస్ సిలిండర్ల ధరల పెరుగుదల, బుకింగ్ సమయంలో ఎదురయ్యే జాప్యం, డెలివరీ ఇబ్బందులతో సతమతమవుతున్న సామాన్యులకు పిఎన్‌జీ ఒక అద్భుతమైన ప్రత్యా మ్నాయంగా మారుతోంది. వినియో గదారుల కష్టాలను గుర్తించిన హిందుస్థాన్ పెట్రో లియం భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్ ద్వారా నేరుగా ఇంటికే పైపుల ద్వారా గ్యాస్ సరఫరా చేసే ప్రక్రియను వేగవంతం చేసింది. ఈ కనెక్షన్ పొందాలనుకునే వారి కోసం తాజాగా హెల్ప్‌లైన్ నంబర్లను విడుదల చేసింది.సాధారణ ఎల్పీజీ సిలిండర్ల వాడకంలో గ్యాస్ ఎప్పుడు అయిపోతుందోనన్న ఆందోళన ప్రతి ఇంట్లోనూ ఉంటుంది. కానీ పీఎన్‌జీ కనెక్షన్‌తో ఆ అవసరం ఉండదు. నిరంతరం గ్యాస్ సరఫరా అవుతూనే ఉంటుంది. పైగా ఇది ఎల్పీజీ కంటే సురక్షితమైనది. గాలి కంటే తేలికగా ఉండటం వల్ల లీకేజీ జరిగినా ప్రమాద తీవ్రత చాలా తక్కువగా ఉంటుంది. అంతేకాకుండా, సిలిండర్ల మాదిరిగా ముందుగా డబ్బు చెల్లించాల్సిన పని లేకుండా, వాడుకున్న గ్యాస్‌కు మాత్రమే నెలాఖరున బిల్లు కట్టే సౌలభ్యం ఇందులో ఉంది.కొత్త కనెక్షన్ కోసం సంప్రదించాల్సిన నంబర్లు:భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి. కొత్త కనెక్షన్ కోసం ఆసక్తి గల వారు ఈ కింది నంబర్లను సంప్రదించవచ్చు..




ప్రస్తుతం అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరగడం, వాణిజ్య సిలిండర్ల ధరలు ఆకాశాన్నంటుతున్న తరుణంలో పీఎన్‌జీకి మారడం ఆర్థికంగా నిపుణులు సూచిస్తున్నారు.

# విభిన్న వాతావరణం, అటు వడగాల్పులు ఇటు వర్షాలు.. తాజా హెచ్చరికలు


**అమరావతి :**తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం అనూహ్యంగా మారుతోంది. విభిన్న పరిస్థితులు కొనసా గుతున్నాయి. కొన్ని జిల్లాల్లో వడగాల్పులు ఉంటే.. మరి కొన్ని జిల్లాలకు వర్షం ముప్పు పొంచి ఉంది. పిడుగులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం పూట ఎండలు 40 నుంచి 45 డిగ్రీల మధ్య నమోదు అవుతున్నాయి. ఇదే సమయంలో పలు జిల్లాల్లో రానున్న రెండు రోజులు పిడుగులు.. ఈదురు గాలులతో పాటుగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తాజాగా హెచ్చరికలు జారీ అయ్యాయి.తెలుగు రాష్ట్రాల్లో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు జరుగుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో బయట తిరగాలటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. వడగాడ్పుల కారణంగా జనం అస్వస్థతకు గురవుతున్నారు. మండే ఎండలతో అల్లాడిపోతున్న వేళ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. తెలంగాణలో మరో మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ద్రోణి, ఆవర్తన ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. శని, ఆది సోమవారాల్లో ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, సంగారెడ్డి, వరంగల్, రంగారెడ్డి, ఖమ్మం, నల్గొండ, హైదరాబాద్ జిల్లాల్లో వర్షాలు పడే సూచనలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.వాతావరణ శాఖ తాజా హెచ్చరికలుఅదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో వర్షాలు పడే



అవకాశం ఉందని కూడా వాతావరణ శాఖ తెలిపింది. ఇక, శనివారం 73 మండలాల్లో తీవ్రవడగాలులు, 17 మండలాల్లో వడగాలులు, ఆదివారం 32 మండలాల్లో తీవ్రవడగాలులు, 21 మండలాల్లో వడగాలులు వీస్తాయని తాజా ాగా వెల్లడించారు. ఎండ తీవ్రత పట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచనలు చేస్తున్నారు. రేపు శ్రీకాకుళం జిల్లాలో 16, విజయనగరం 24, పార్వతీపురంమన్యం 15, అల్లూరి 3, పోలవరం 9, అనకాపల్లి 2, కాకినాడ 3, తూర్పు గోదావరి 1 మండలాల్లో తీవ్రవడగాలులు(73) వీచే అవకాశం ఉందని చెప్పారు. అలాగే శ్రీకాకుళం 2, పోలవరం 2, అనకాపల్లి 1, కాకినాడ 2, తూర్పుగోదావరి 3, ఏలూరు 4, ఎన్టీఆర్ 1, పల్నాడు 2 మండలాల్లో వడగాలులు(17) ప్రభావం చూపనున్నట్లు తెలిపారు. శనివారం మన్యం(జి) భామినిలో 41.8శీజ, చిత్తూరు(జి) రాయలపేటలో 41.4శీజ, అనకాపల్లి(జి) నాతవరంలో 40.9శీజ, శ్రీకాకుళం(జి) జి.సిగడాంలో 40.5శీజ, నంద్యాల (జి) ఆలమూరు, కడప(జి) బద్వేల్ లో 40.4శీజ, ఏలూరు(జి) ధరాజీగూడెం, తిరుపతి(జి) రేణిగుంట, విజయనగరం(జి) రాజాంలో 40.3శీజ, కృష్ణా(జి) కంకిపాడులో 40.1శీజ, కర్నూల ు(జి) తోవి 40శీజ చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు.

# చట్టం చేయడంతో అమరావతి అంశం ముగిసినట్టు కాదు- అసలు సమస్యలు ఇప్పుడే: సాయిరెడ్డి


**అమరావతి:**రాష్ట్ర రాజధానిగా అమరావతిని ఖరారు చేస్తూ పార్లమెంట్ చట్టాన్ని ఆమోదించిన అనంతరం పలు కీలక పరిణామాలు చోటు చేసుకు ంటోన్నాయి. లోక్ సభ ఆమోదించిన సమ యంలో మావిగన్ ప్రతిపాదనను తెరమీదికి తీసుకొచ్చారు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి. మచిలీపట్నం- విజయవాడ- గుంటూరు (మావిగన్) ప్రాంతాన్ని రాజధానిగా అభివృద్ధి చేయాలని సూచించారు.అదే సమయంలో వైఎస్‌ఆర్సీపీకి చెందిన రాజ్యసభ మాజీ సభ్యుడు వీ విజయసాయిరెడ్డి తెర మీదికి



వచ్చారు. అమరావతిని రాష్ట్ర రాజధానిగా రాజకీయంగా మాత్రమే పరిష్కారమైన అంశమని విజయసాయిరెడ్డి తేల్చి చెప్పారు. అమరావతికి చట్టబద్ధత కల్పించడానికి ఉద్దేశించిన ఏపీ పునర్విభజన చట్టం లోక్ సభలో ఆమోదం పొందినా న్యాయపరంగా ఎదురయ్యే సవాళ్లు చిక్కుల గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అమరావతికి లోక్ సభలో చట్టబద్ధత కల్పించడంతో ఈ సమస్య ముగిసినట్టు కాదని సాయిరెడ్డి అన్నారు. లీగల్ గా ఎన్నో ప్రాబ్లమ్స్ ఉన్నాయనీ వివరించారు. చట్టంగా రూపు దాల్చినప్పటికీ భవిష్యత్ లో న్యాయపరమైన చిక్కులు ఎదరవుతాయని అభిప్రాయపడ్డారు. వీటిని నివారించడానికి చంద్రబాబు తాను సూచించిన అంశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. మొత్తం ఆరు అంశాలతో కూడిన ట్వీట్ ను కొద్దిసేపటి కిందటే పోస్ట్ చేశారు సాయిరెడ్డి.ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 ద్వారా అమరావతిని ఏపీ రాజధానిగా నిర్ణయించడం తీవ్ర చట్టపరమైన సమస్యలు కలిగి ఉందని, ఇందులో ప్రధానమైనది- రాజధానిని నిర్ణయించే అధికారం రాష్ట్రానికే ఉంటుందని 2020లో ఏపీ హైకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో సాక్షాత్తూ కేంద్ర ప్రభుత్వమే స్పష్టం చేసిందని సాయిరెడ్డి గుర్తు చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 3, 4 పునర్వ్యవస్థీకరణకు మాత్రమే అనుమతిస్తాయే గానీ శాశ్వత రాజధానిని నిర్ణయించడానికి కాదని ఆయన పేర్కొన్నారు.

# పదో తరగతి పరీక్షల్లో పొరపాట్లు, ఆ రెండు సబ్జెక్టుల్లో మార్కుల యాడింగ్


**అమరావతి :**పదో తరగతి పరీక్షల్లో కొన్ని ప్రశ్నల్లో పొరపాట్లు దొర్లాయి. దీంతో, ఈ ప్రశ్నల పైన ప్రభుత్వానికి పేరెంట్స్ నుంచి వినతులు అందుతున్నాయి. తమ పిల్లలకు మార్కులు తగ్గే అవకాశం ఉందని ప్రభుత్వానికి నివేదించారు. దీంతో, పొరపాట్లు దొర్లిన రెండు సబ్జెక్టుల్లో మార్కులు కలపాలని తాజాగా ఎసెస్సీ బోర్డు ప్రాథమి కంగా నిర్ణయించారు. ఇంగ్లీషు.. హిందీ పరీక్షల్లో కలపాల్సిన మార్కుల పైన నిర్ణయం తీసుకుంది. అయితే, ఈ మార్కులు కలిపే విధంగా పైన బోర్డు అధికారికంగా ఈ రోజు స్పష్టత ఇవ్వనుంది.పదో తరగతి



ఇంగ్లీషు ప్రశ్నా పత్రం కఠినంగా ఇవ్వటంతో పాటుగా కొన్ని ప్రశ్నలు బ్లూ ప్రింట్ కు విరుద్ధంగా వచ్చాయని ఉపాధ్యాయులు.. విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అమరావతితో కూడిన ఏపీ కొత్త మ్యాప్ వచ్చేసింది.. తేడాలు సుస్పష్టం

**అమరావతి :**ఏపీ ఏకైక, శాశ్వత రాజధానిగా అమరావతిని గుర్తిస్తూ లోక్ సభలో బిల్లు ఆమోదం పొందిన అనంతరం రాష్ట్రంలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటోన్నాయి. జిల్లాల సంఖ్య 28కి పెరిగింది. పరిపాలనా సౌలభ్యం కోసం మ్యాప్ లో సైతం భారీ మార్పులు సంభవించాయి. రాజధానిగా అమరావతిని గుర్తిస్తూ ప్రభుత్వం కొత్త మ్యాప్ ను విడుదల చేసింది. ఇటీవల ప్రకటించిన కొత్త జిల్లాలు కూడా ఇందులో ఉన్నాయి. రాష్ట్ర రాజధానిగా అమరావతి అని స్పష్టంగా పేర్కొంది.దీంతో పాటు కొత్త జిల్లాలు కూడా ఇందులో ఉన్నాయి. ప్రకాశం జిల్లా మార్కాపురం, పశ్చిమ గోదావరి- ఏలూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలను తీసుకుని పోలవరం కేంద్రంగా మరో జిల్లా ఏర్పాటైన విషయం తెలిసిందే. ఈ రెండూ కూడా కొత్త మ్యాప్ లో ఉన్నాయి. ఆయా జిల్లాల సరిహద్దులను వేరు చేస్తూ మ్యాప్ రూపుదిద్దుకుంది. అలాగే గుంటూరు, కృష్ణా,



ఎన్టీఆర్ జిల్లాల సరిహద్దు ప్రాంతాన్ని రాజధాని అమరావతి ప్రాంతంగా గుర్తిం చారు.ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి, వికేంద్రీకరించే లక్ష్యంతోనే ఈ పున ర్విభజన చేపట్టినట్లు ప్రభుత్వం చెబు తోంది. విభజన అనంతరం 13 జిల్లాల ఏపీ ఏర్పాటైంది. వైఎస్ జగన్ హయాంలో ఇది 26 జిల్లాలుగా మారింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారలో పెరిగింది.

# తిరుమలలో సేవలు, దర్శనం, గదులు పొందాలంటే అమల్లోకి కొత్త విధానం



**తిరుమల:**తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వరుస సెలవుల వేళ భక్తుల రద్దీకి అనుగ ుణంగా టీటీడీ చర్యలు తీసుకుంటోంది. భక్తులకు దర్శనం.. సేవల విషయంలో సాంకేతికత వినయోగం దిశగా టీటీడీ చర్యలు ప్రారంభించింది. ఇప్పటికే క్యూలైన్ మేనేజ్ మెంట్ సిస్టమ్ ద్వారా వేగంగా దర్శనం జరిగేలా ప్రయత్నాలు చేస్తోంది. ఇదే సమయంలో.. ఇక తిరుమలలో వెలుగులోకి వస్తున్న మోసాలకు చెక్ పెడుతూ... సేవలతో సహా.. దర్శనం - వసతి కల్పనలో టీటీడీ ఇక నుంచి కొత్త విధానం అమలుకు సిద్ధం అవుతోంది.తిరుమల శ్రీవారి ఆర్జిత సేవలు, గదుల కేటాయింపు సహా దర్శన టికెట్లకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) ప్రస్తుతం భక్తుల ఆధార్ కార్డులను ప్రామాణికంగా తీసుకు ంటోంది. అయితే.. కొందరు ఈ కార్డుల విష యంలో అక్రమాలకు పాల్పడుతున్నారు. దీంతో ఆధార్ వాస్తవికతను నిర్ధారిస్తే తప్ప.. అవి అసలో.. నకిలీవో.. తెలిసే అవకాశం లేదు. కానీ, ఆధార్ కార్డుల వాస్తవికతను గుర్తిం చే వ్యవస్థ టీటీడీ వద్ద లేదు. ఈ నేపథ్య ంలో ముఖ గుర్తింపు(ఫేస్ రికగ్నిషన్)తోపాటు, ఆధార్ నిర్ధారణ వ్యవస్థలను తీసుకురావాలని అధి కా రులు భావిస్తున్నారు. దీనికి సం బంధించి యూఐడీఏఐ సేవలు వినియో గించాలని టీటీడీ అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు యూఐడీఏఐ చర్చించారు.

# కర్ణాటకలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన నారా లోకేష్



**కర్ణాటక:**కర్ణాటక రాష్ట్రంలోని సింధనూర్ లో ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటించారు. ఈ సందర్భంగా కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్డీ కుమారస్వామి, కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేత్ లతో కలిసి పలు అభివృద్ధి, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అందులో భాగంగా హోసల్లీ క్యాంపులో నూతనంగా నిర్మించిన మంత్రి లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కేంద్ర మంత్రులతో కలిసి స్కూల్‌ను లాంఛనంగా ప్రారంభిస్తూ.. విద్యా రంగంలో ఇలాంటి సంస్థలు యువతకు క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందించడంలో కీలక పాత్ర పోషిసె ్తాయని పేర్కొన్నారు.అలానే పాఠశాల ప్రాంగణానికి చేరుకున్న మంత్రికి నిర్వాహ కులు, స్థానిక తెలుగు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బసవేశ్వర స్వామి విగ్రహాన్ని ఆవిష్కరించారు. స్కూల్ హాస్టల్ భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి.. శిలాఫలకాన్ని కూడా ఆవిష్కరించారు. అంతే కాకుండా పాఠశాల వ్యవస్థాపకులలో ఒకరైన దివంగత డాక్టర్ దండమూడి రాధాకృష్ణ స్మారకార్థం నిర్మించిన 'డా. రాధాకృష్ణ కళాధామ' ఓపెన్ ఆడిటో రియంను లోకేష్ వర్చువల్‌గా ప్రారం భిం చారు. ఈ ఆడిటోరియం భవిష్య త్తులో సాంస్కృతిక, విద్యా కార్యక్రమాలకు కేంద్రంగా నిలు స్తుందని నిర్వాహకులు తెలిపారు. అనంతరం గంగావతి రోడ్డులోని తెలుగు సంఘం కళ్యాణ మండపంలో స్వర్గీయ చీ. కాంస్య విగ్రహాన్ని మంత్రి లోకేష్.. కేంద్ర మంత్రులు కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం తెలుగు ప్రజల్లో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. కష్టకాలంలో తమకు అండగా నిలిచిన కర్ణాట కలోని తెలుగు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. "ప్రపంచంలో ఎక్కడున్నా తెలుగు ప్రజలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది" అని స్పష్టం చేశారు.గత వైసీపీ హయాంలో చంద్రబాబు అరెస్ట్ సమయంలో సింధనూరు, రాయచూర్ ప్రాంతాల్లోని తెలుగు ప్రజలు చూపిన మద్దతును మంత్రి గుర్తుచేసుకున్నారు. ఇక కార్యక్రమం అనంతరం స్థానిక తెలుగు సంఘం నాయకులు మంత్రి లోకేశ్‌ను శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పెద్ద చేశారు.

# విశాఖ- తిరుపతి అమృత్ భారత్ కు గ్రీన్ సిగ్నల్: రూట్,షెడ్యూల్, ముహూర్తం

**విశాఖ:**తిరుపతి ప్రయాణీకులకు రైల్వే శాఖ కీలక అప్డేట్ ఇస్తోంది. విశాఖ నుంచి ఎంతో కాలంగా తిరుపతి కి వందేభారత్ రైలు కేటాయించాలనే డిమాండ్ పెండింగ్ లో ఉంది. అయితే, ఈ రూట్ లో వందే భారత్ స్లీపర్ కేటాయించాలనేది రైల్వే శాఖ ఆలోచన. కాగా.. తాజాగా అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు పెరుగుతున్న ఆదరణ వేళ.. విశాఖ- తిరుపతి మధ్య కొత్తగా పట్టాలెక్కించేందుకు రైల్వే శాఖ తుది కసరత్తు చేస్తోంది. ఈ మేరకు రూట్, షెడ్యూల్ దాదాపు ఖరారైనట్లు సమాచారం.


అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ప్రయాణికులు బ్రహ్మరథం పడుతున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల కోసం తక్కువ చార్జీతో వందేభారత్ తరహా సౌకర్యాలను చేరువ చేసే లక్ష్యంతో రైల్వేశాఖ కొత్తగా పలు అమృత్‌భారత్ రైళ్లను ప్రవేశపెట్టింది. దక్షిణమధ్య రైల్వే పరిధిలో నాలుగు అమృత్‌భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ప్రస్తుతం పరుగులు పెడుతున్నాయి. చర్లపల్లి- తిరువనంతపురం (కేరళం), చర్లపల్లి నుంచి నాగర్‌కోయిల్(తమిళనాడు)కు, ఈ నెల 18న చర్లపల్లి నుంచి అసోం లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కామాఖ్యకు అమృత్‌భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ప్రారంభమయ్యాయి. కాగా, ప్రయాణీకుల నుంచి ఈ రైళ్లకు వస్తున్న వంద శాతం ఆక్యుపెన్సీ కారణంగా మరో రెండు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు రైల్వే శాఖ కసరత్తు చేస్తోంది. విశాఖ నుంచి తిరుపతికి వందే భారత్ కోసం పలు మార్లు ఎంపీలు రైల్వే శాఖను కోరారు. హామీ ఇచ్చినా ఈ మార్గంలో వందేభారత్ పట్టాలెక్కలేదు.దీంతో, ఇప్పుడు కొత్తగా ఈ మార్గంలో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ వైపు అధికారులు మొగ్గు చూపుతున్నారు. తొలుత సికింద్రాబాద్ నుంచి తిరుపతికి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ నడపాలనే ప్రతిపాదన చర్చకు వచ్చింది.



వందేభారత్ రైలు ప్రస్తుతం సికింద్రాబాద్ - తిరుపతి మధ్య కొనసాగుతుంది. దీంతో, విశాఖ నుంచి నడపటం ద్వారా ప్రయోజనం ఉంటుందని.. సుదీర్ఘ కాలంగా ఆ ప్రాంత ప్రజల డిమాండ్ కొంత మేర నెరవేరుతుందని రైల్వే శాఖ భావిస్తోంది. దీంతో.. విశాఖ - తిరుపతి మార్గంలో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ పట్టాలెక్కించేందుకు తుది కసరత్తు జరుగుతోంది. హాల్టింగ్ స్టేషన్లు.. షెడ్యూల్ ఖరారు చేస్తున్నారు. రెగ్యులర్ రూటులోనే ఈ రైలు కొనసాగనుంది. మే నెల రెండో వారంలో ఈ రైలును ప్రారంభించేందుకు సన్నాహకాలు చేస్తున్నారు. వచ్చే వారం ఈ కొత్త రైలు ప్రారంభం పైన అధికారికంగా ప్రకటన చేసే అవకాశం ఉందని తెల ుస్తోంది. అమృత్ భారత్ ఎక్ స్‌ప్రెస్ రైళ్లలో తక్కువ టికెట్ చార్జీలతో పాటు భద్రత, సౌకర్యం, వేగవంతమైన ప్రయాణ అనుభవం మధ్యతరగతి ప్రయాణికులకు అందుతోంది. దీంతో.. విశాఖ నుంచి తిరుపతికి కొత్తగా ఈ రైలు అందుబాటులోకి తీసుకురావటం ద్వారా ప్రయాణీకులకు వెసులుబాటు కలగనుంది.

# సాయిరెడ్డి తాజా సంకేతాలు, తెర వెనుక

**అమరావతి :**విజయ సాయిరెడ్డి నెక్స్ట్ స్టెప్ ఏంటి. మాజీ ఎంపీ.. వైసీపీ లో కీలకంగా పని చేసిన సాయిరెడ్డి మరో సారి రాజకీయంగా చర్చకు కారణమయ్యారు. అమరావతి కేంద్రంగా ఆయన చేసిన ట్వీట్.. రాజ్య సభలో అమరావతి బిల్లు వేళ మహిళా ఎంపీ చేసిన వ్యాఖ్యల పై వైసీపీ ఎంపీలను నిలదీస్తూ సాయిరెడ్డి చేసిన సోషల్ మీడియా పోస్టింగ్ సంచలనంగా మారాయి. దీంతో, సాయిరెడ్డి కొత్త సంకేతాలు పై విశ్లేషణలు మొదలయ్యాయి. సాయిరెడ్డి ఈ సంకేతాల ద్వారా ఆయన అడుగులు ఎటు అనేది స్పష్టం అవుతోంది.సాయిరెడ్డి వైసీపీని వీడారు. జగన్ కోటరీ కారణంగా చెప్పారు. ఆ తరువాత వ్యవసాయం చేసుకుంటానని చెప్పుకొ చ్చారు. లిక్కర్ కేసులో సిట్ విచారణకు హాజర య్యారు. రాజకీయంగా క్రియా శీలకంగా లేకపోయినా.. ట్వీట్ల ద్వారా తన అభిప్రా య ాలను స్పష్టం చేస్తూనే ఉన్నారు. తాజాగా రాజ్య సభలో అమరావతి బిల్లు పై చర్చ ఆయన చేసిన ట్వీట్లు, స్పందించిన తీరు చూస్తుంటే.. సాయిర ెడ్డి మనసు మళ్ళీ వైసీపీ వైపే మళ్లుతోందనే చర్చ వినిపిస్తోంది. రాజ్యసభలో అమరావతికి మద్దతుగా బిల్లు పాస్ కావడంపై స్పందించిన విజయసాయి రెడ్డి, అభివృద్ధిని స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే, అక్కడే తన మార్కు



విమర్శ చేసారు. అమరావతిని అందరి రాజధానిగా అభివృద్ధి చేయాలి తప్ప, అది కేవలం ఒక వర్గానికి పరిమితమైన 'కమరావతి' గా మారకూడదంటూ ఆయన చేసిన ట్వీట్ రాజకీయ దుమారాన్ని రేపింది. రాజధాని అభివృద్ధిలో సమతుల్యత ఉండాలని సూచించారు. దీని పైన సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి.సాయిరెడ్డి ట్వీట్లతో కొత్త సంకేతాలు.. చర్చకాగా.. ఆ తరువాత రాజ్యసభలో రాజధాని అమరావతి బిల్లుపై చర్చ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ రేణుకాచౌదరి చేసిన విమర్శలపై వైసీపీ ఎంపీలు స్పంది ంచక పోవడం, మౌనంగా చూస్తూ ఉండిపో వడంపై విజయ్ సాయిరెడ్డి తీవ్రంగా స్పందించారు. పార్టీ అధ్యక్షుడిని ఓ ఎంపీ నోరుపారేసుకుంటే వైసీపీ ఎంపీలకు చీమకుట్టినట్టైనా లేదా? అంటూ విజయ సాయిపెంచుతోంది.

# నివాళులర్పించిన మాజీ మార్కెట్ చైర్మన్ ఐలయ్య యాదవ్.



ఓదెల : ఏప్రిల్ 04

పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కొలనూరు గ్రామానికి చెందిన ఆదర్శ రైతు కొంగరి సమ్మయ్య తల్లి కీ:శే: కొంగరి గట్టమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా దశదినకర్మకు హాజరై ఫోటోకు పూలదండావేసి నివాళులర్పించిన పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె కనకయ్య, ఉపసర్పంచ్ పాకాల సంపత్ రెడ్డి, కన్నెబోయిన ఓదెలు యాదవ్,జంగం కొమురయ్య, కలకొండ రాజిరెడ్డి,బొంగాని రాజయ్య గౌడ్, పాకాల కరుణాకర్ రెడ్డి,జంగ బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పిప్రి వద్దనిర్వహిస్తున్న,రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయాలని ,పిలుపు....

**- కొమరం బీమ్ జిల్లా కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కోడప శంకర్......**

ఉమ్మడి ఆదిలాబాద్ :ఏప్రిల్ 04,




ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని బజారు హహత్నూర్,మండలం పిప్పిరి గ్రామం వద్ద 2026ఏప్రిల్ 6న నిర్వహించనున్న సీఎం,డిప్యూటీ సీఎం సభను విజయవంతం చేయాలని అన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ సభను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్యమంత్రి,ఎనుముల రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, హాజరుకానున్నారని వెల్లడించారు.ఇట్టి సభకు ఆసిఫాబాద్ సిర్పూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళా మణులు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ఈ పాలనలో భాగస్వాములు కావాలని,ఒక ప్రకటనలో కోడప శంకర్ పేర్కొన్నారు.

# రన్ ఫర్ జీసస్ శాంతియుత ర్యాలీ లో భారీగా పాల్గొన్న ప్రజలు



పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు,ఏప్రిల్ 4 గుడ్ ఫ్రైడే ఈస్టర్ శుభ సందర్భంగా 4- 4 -2026 శనివారం, ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు సాలూరు పట్టణంలో రన్ ఫర్ జీసస్ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గ పాస్టర్స్ నియోజకవర్గ క్రైస్తవ సహోదరి సహోదరులకు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం గా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ బి సన్యాసి రావు,దేవానందం , సువార్త రావు, తిమోతి ఉదయ్ ఉదయ్ చంద్ర, రాజ్ కుమార్ పాస్టర్లు పాల్గొన్నారు.

# టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడు ను తొలగించాలని నిరసన




పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు,ఏప్రిల్ 4,
కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పవిత్రతను కాపాడాలని డిమాండ్ చేస్తూ, తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి)చైర్మన్ బి.ఆర్.నాయుడు ను తొలగించాలని కోరుతూ సాలూరు పట్టణంలో నిరసనలు వ్యక్తమయ్యాయి.ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర ప్రత్యేక పూజలు నిర్వహించారు.వైసీపీ శ్రేణులతో మరియు భక్తులతో కలిసి నిరసన తెలిపారు.తిరుమల పవిత్రతను కాపాడాలని,భక్తుల విశ్వాసాలను దెబ్బతీయకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# "అత్త సొమ్ము అల్లుడు దానం" తీరులో సాలూరు తహసిల్దార్ కార్యాలయం లో ఆస్తి మార్పులు...

**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు ఏప్రిల్ 4,**
మానవ సంబంధాలు రోజురోజుకీ మృగ్యమవుతున్నాయి ఆర్థిక సంబంధాలుగా మారిపోతున్నాయి మానవత్వం, ప్రేమాభిమానాలు నిండిన మనుషుల సంఖ్య రాను రాను తగ్గిపోతుంది. ఎత్తుకు పై ఎత్తులు ఆస్తుల కోసం అడ్డదారులు తొక్కడం అబద్ధాలు ఆడడం ఈ రోజుల్లో చాలా సహజంగా మారిపోయింది. తోడబుట్టిన వారీ మధ్య బంధాలు, అనుబంధాలు మాయమైపోతున్న కలి కాలం ఆస్తులు, ఇల్లు, పొలం, డబ్బు ఉంటే ఒక బాధ ఉండకపోతే మరొక బాధ... సాలూరు టౌన్ కి చెందిన తెర్లాపు పద్మ విషయంలో ఇదిలాంటి సంఘటన చోటు చేసుకుంది. తెర్లాపు పద్మ చిన్నాన్న భార్య తెర్లాపు గౌరీ అత్తవారి ఆస్తిని కన్నవారి నుండి వచ్చిన ప్రాపర్టీ గా లంచం ఇచ్చి డాక్యుమెంట్స్ సృష్టించారు. తెర్లాపు గౌరీ పేరుమీద వన్ బి సర్టిఫికెట్ తెచ్చుకున్నారు. పంట్ల రాము తరపు నుంచి ఆస్తి వచ్చినట్టు... మేనల్లుడు పంట్ల శ్రీనివాసరావు, మేనకోడలు పంట్ల లావణ్య పేరుమీద మూడు ఎకరాల పొలం రిజిస్ట్రేషన్, 2 అంతస్తుల భవనానికి గిఫ్ట్ డిడ్,కోర్లేషన్ సర్టిఫికేట్




తెచ్చుకున్నారు. అసలు సంగతి ఏంటంటే ఉమ్మడి ఆస్తి అదికూడా సాలూరు బొబ్బిలి కోర్టులో కేసు నడుస్తుంది... కంప్యూటర్ ఆపరేటర్ దిలీప్ విఆర్వో శ్రీను టి గౌరీ, పంట్ల శ్రీనివాస్ పేరు మీద కోర్టు ఆర్డర్ తెచ్చుకొని ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్టు తెలిపారు. కంప్యూటర్ ఆపరేటర్ దిలీప్ ను విధుల నుండి తొలగించినట్టు... వీఆర్వో శ్రీను పై ఎటువంటి చర్యలు తీసుకోలేదని, కలెక్టర్ కు తహశీల్దార్ విఆర్ఓ పై చర్యలు తీసుకోవాలని లేఖ రాసినట్టు ఆ లెటర్ ప్రాఫిట్ అనుమతి ఉన్నట్టు కోర్ట్ ఆర్డర్ తెచ్చుకొని ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్టు తెలిపారు. చోటా, మోటా నాయకుల వేధింపులు ఎక్కువైనట్టు ప్రభుత్వ ఉద్యోగులు లీనమై ఉండడం వలన రాజీ కొరకు చర్చలు జరపాలని తమను వేధిస్తున్నారని, మంత్రి సంధ్యారాణి జోక్యం ఇందులో లేదని ఆర్టీఐ లైవ్ న్యూస్ కు తెలిపారు.

# డివిజన్ స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉప్పరపల్లి విద్యార్థులను అభినందించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి

**-ఉపన్యాస పోటీల్లో ప్రథమ బహుమతి సాధించిన ఉప్పరపల్లి హైస్కూల్ విద్యార్థిని మహమ్మద్ అర్ఫిన్...**

**నర్సంపేట: 4 ఏప్రిల్**
నర్సంపేట పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన నర్సంపేట డివిజన్ స్థాయి జాతీయ భాష దినోత్సవ వేడుకల్లో చెన్నారావుపేట మండలం, ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని హెచ్‌ఎం తేజావత్ జయ తెలిపారు.భారతీయ భాషా దినోత్సవం నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో ఆరవ తరగతి విద్యార్థి మహమ్మద్ అర్ఫిన్ ప్రథమ బహుమతి పొందిందని, నృత్యంలో ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి సాధించారని తెలిపారు. వీరికి గైడ్ టీచరుగా హిందీ ఉపాధ్యాయురాలు రమాదేవి వ్యవహరించిందన్నారు. వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి బి.రంగయ్య నాయుడు




సిఎంఓ డాక్టర్ కట్ల శ్రీనివాస్, ఏఎంవో యు.సుజన్ తేజ, డిసిఇబి సెక్రెటరీ గారె కృష్ణమూర్తి, ఉల్లాస్ కోఆర్డినేటర్ సిహెచ్ నాగేశ్వరరావు, నర్సంపేట ఎంఈఓ కొర్ర సారయ్య చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగిందన్నారు.హెచ్‌ఎం జయ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులను మరియు గైడ్ టీచర్ రమాదేవిని అభినందించారు.

# అక్రమ మైనింగ్ తవ్వకాలపై ఆర్టీ ఐ ఛానల్,, 2026జనవరి 01న న్యూస్ కు,స్పందన....

**- అనుమతులు లేకుండా చారిగాం అక్రమ మైనింగ్**
**- తవ్వాకలపై తూ తూ మంత్రాంగ సర్వే నిర్వహించిన...**
**- మైనింగ్ శాఖ ఏ డి, ఎం సి సర్వేయ్యేర్లు......**

కొమరం బీమ్ ఆసిఫాబాద్ :ఏప్రిల్ 04,

కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా, సిర్పూర్ నియోజకవర్గం కాగజ్ నగర్ మండలంలోని చారిగాం గ్రామములో అనుమతులు లేకుండా,అక్రమ మట్టి తవ్వాకాలపై,లేండుగురే శ్యాం రావు మీడియా తో మాట్లాడుతూ,కాగజ్ నగర్ పట్టణ సమీపన రెండు, మూడు కిలోమీటర్లదూరంలో గల చారిగాం గ్రామసమీపంలో 20ఎకరాలతో పెద్ద ఎత్తనమట్టి గుట్ట ఉన్నది ,ఇట్టి మట్టిని కొంతమంది నాయకులు, రాజకీయ అండతో, ఒక ప్రజాప్రతినిధి ప్రోద్భాలంతో, 40మీటర్ లోతోతో ఉన్న మట్టినిజేసీబీ తో తవ్వకాలు జరిపి అమ్ముకుంటున్నారు.రెవిన్యూ, పోలీస్, మైనింగ్ శాఖ అధికారుల అనుమతులు లేకుండా దాదాపు గత 10సంవత్సరాలనుండిమట్టి తవ్వకాలు జరుగుతున్నాయని గ్రామస్తులు తెలిపారు.తవ్వకాలు జరిపిన మట్టిని కాగజ్ నగర్ పట్టణ వాసులకు అవసరం ఉన్నవారికి అమ్ముకొని



సొమ్ముచేసుకుంటున్నారు.అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపి మట్టి మాఫియావారు కోట్లు సంపాదించు కుంటున్నారు. ఇట్టి విషయం పై,3సార్లు తహసీల్దార్, 3సార్లు సబ్ కలెక్టర్, 3సార్లు కలెక్టర్ కు,ఒకసారి ఎస్పీ కు పిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని,జిల్లా ఎస్పీ అధికారి సానుకూలంగా స్పందించారు.మైనింగ్ శాఖ ఏ డి, ఎం సి, సర్వేయర్లు వచ్చి తూ తూ మంత్రాంగా సర్వే చెసి వెళ్లారని, .ప్రజాదన్నన్నిదోచుకుంటు, ప్రభుత్వ అదాయానికి గండి కొడుతున్న మాఫియా పై చర్యలు తీసుకోవాలని అన్నారు.అధికారులు జేసీబీ ని పంచనామా చెసి తూ,తూ మంత్రాంగ పెనాల్టీ తీసుకోని మైనింగ్ శాఖ అధికారులు వదిలి వేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.మట్టి మాఫియా పై చర్యలు తీసుకోనని యెడల,కాగజ్ నగర్ పట్టణ ప్రాంత, పరిసర ప్రాంతాల వారు ఆందోళన కార్యక్రమాలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామనిడిమాండ్ చేశారు. మాఫియా వారు ఇప్పటివరకు వరకుఎంత సంపాదించారో, అంత సొమ్ము ప్రభుత్వ అదాయానికి ఖజానాకుచేరే వరకు విడిచి పెట్టే ప్రశక్తే లేదని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# కేసీఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి దురదృష్టకరం.. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం..!

గజ్వేల్: తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ స్థాపక అధ్యక్షులు కె. చంద్రశేఖర్ రావు (ఖజ=) క్యాంప్ కార్యాలయంపై జరిగిన దాడి ఘటన అత్యంత దురదృష్టకరమైనదని బీఆర్ఎస్ గ్లోబల్ ఎన్ఆర్ఐ అధ్యక్షులు మహేష్ బిగాల అన్నారు. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమైన ఈ దాడిని మీడియా ప్రకటనలో ఆయన తీవ్రంగా ఖండించారు.ఇటీవల గజ్వేల్ ప్రాంతంలో రాజకీయ ఉద్రిక్తతల సమయంలో కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు గుంపుగా కేసీఆర్ క్యాంప్ కార్యాలయంలోకి చొరబడి అద్దాలను పగులగొట్టిన ఘటనను ఉపేక్షించరాదని మహేశ్ బిగాల అన్నారు.. పూల కుండీలను చిందరవందర చేయడం.. కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేయడం వంటి హింసాత్మక చర్యలకు పాల్పడడాన్ని ఆయన ఖండించారు. బీఆర్ఎస్ అధినేత క్యాంపు కార్యాలయంలోకి ప్రవేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని పెట్టడం వంటి చర్యలు పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చాయని,ప్రపంచవ్యాప్తంగా ఉన్న బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ సభ్యుల తరఫున ఈ ఘటనను ఖండిస్తున్నానని మహేశ్ బిగాల తెలిపారు. రాజకీయ విభేదాలు ఉంటే అవి



చర్చల ద్వారా, చట్టబద్ధ మార్గాల్లో పరిష్కరించుకోవాలిగానీ, హింసాత్మక చర్యల ద్వారా కాదని ఆయన కాంగ్రెస్ నేతలకు హితవు పలికారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని తక్షణమే గుర్తించి, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవడం అత్యవసరమని, అలాగే గజ్వేల్ ప్రాంతంలో శాంతి భద్రతలను కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ గ్లోబల్ ఎన్ఆర్ఐ అధ్యక్షులు సూచించారు. కాంగ్రెస్ దాడుల నేపథ్యంల ప్రజల్లో భయాందోళనలు తొలగించాలని ఆయన పోలీసులకు, అధికారులకు విజ్ఞప్తి చేసిన ఆయన ప్రజాస్వామ్యాన్ని కాపాడటం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.

# ఇక పులులు, సింహాలతో కంపేరిజను వద్దయ్యో



ఐపీఎల్ 2026లో భాగంగా చెపాక్‌లో జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌పై 5 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది ఈ సీజన్‌లో వరుసగా రెండో ఓటమి. అంతు కు ముందు జరిగిన మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో కూడా ఓడిపోయిందీ ఎల్లో ఆర్మీ. పంజాబ్ కింగ్స్ వరుసగా రెండో విజయాన్ని అందుకుంది. హ్యాట్రిక్ దిశగా సాగుతోందా జట్టు ప్రస్థానం. చెన్నై చెపాక్ ఎంఏ చిదంబరం స్టేడియంలో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది పంజాబ్ కింగ్స్. తొలుత బ్యాటింగ్ కు దిగిన చెన్నై సూపర్ కింగ్స్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 209 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. ఓపెనర్ సంజు శాంసన్ మళ్లీ విఫలం అయ్యాడు. ఏడు పరుగులు మాత్రమే చేసి అవుట్ అయ్యాడు.

యువ ఆటగాడు ఆయుష్ మాత్రే తన అద్భుత ఆటతీరుతో జట్టును ఆదుకున్నాడు. ఆరంభంలో తొలి నాలుగు బంతుల్లో పరుగులను ఎదుర్కొనడానికి ఇబ్బంది పడ్డ ఆయుష్ అదే బార్ట్‌లెట్ ఓవర్ లో వరుసగా 3 ఫోర్లు కొట్టి దూకుడును ప్రదర్శించాడు. దీంతో పవర్ ప్లేలో చెన్నై 6 ఓవర్లలో 57 పరుగులు చేసింది. ఈ క్రమంలో ఆయుష్ మాత్రే కేవలం 29 బంతుల్లోనే అర్ధ శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. ఇది అతని ఐపీఎల్ కెరీర్‌లో రెండవది.

కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌తో కలిసి ఆయుష్ రెండో వికెట్‌కు 96 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. గైక్వాడ్ నిలకడగా ఆడగా, ఆయుష్ మార్కో జాన్సెన్ బౌలింగ్‌లో 2 సిక్సర్లు కొట్టి భారీ స్కోరుకు పునాది వేశాడు. చివరి ఓవర్లలో సర్ఫరాజ్ ఖాన్ తుఫాన్ ఇన్నింగ్స్‌తో మెరిశాడు. గత మ్యాచ్‌లో ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన సర్ఫరాజ్ ఈసారి తుది జట్టులోకి వచ్చి అర్ష్‌దీప్ ఓవర్‌లో వరుసగా 3 ఫోర్లతో 12 బంతుల్లో 32 పరుగులతో మెరుపు ఇన్నింగ్ ఆడాడు. శివమ్ దూబే 5 ఫోర్లు, ఒక సిక్సర్‌తో అజేయంగా 45 పరుగులు చేసి చెన్నైని 209/5కు చేర్చాడు. 210 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్ ఓపెనర్లు అద్భుత ఆరంభాన్ని ఇచ్చారు. ప్రియాంష్ ఆర్య 11 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 39 పరుగులు, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ 34 బంతుల్లో 6 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 43 పరుగులు చేశాడు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 61 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. కూపర్ కనోలీ 22 బంతుల్లో 36 పరుగులు చేశాడు. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ 29 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో అజేయంగా 50 పరుగులు చేసి జట్టును విజయపథంలో నడిపించాడు. గత గుజరాత్ మ్యాచ్‌లో కనోలీ షాట్‌కు గాయపడినప్పటికీ, శ్రేయాస్ కీలక అర్ధ శతకంతో తన నాయకత్వ పటిమను ప్రదర్శించాడు. పంజాబ్ బ్యాట్స్‌మెన్ల దూకుడైన ఆటతీరు ముందు చెన్నై బౌలర్లు ప్రభావం చూపలేకపోయారు. మాట్ హెన్రీ 4 ఓవర్లలో 54 పరుగులిచ్చి 2 వికెట్లు, అన్షుల్ కంబోజ్ 2 వికెట్లు తీసినా, లక్ష్యాన్ని కాపాడలేకపోయారు. తన సొంత గడ్డ చెపాక్ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్ వరుసగా ఆరో మ్యాచ్ ఓడిపో యినట్టయింది. గత ఐపీఎల్ లో వరుసగా అయిదు మ్యాచ్ లను ప్రత్యర్థులకు సమర్పించుకుందీ జట్టు. ఇప్పుడు ఇంకొకటి జత అయింది. వరుసగా ఆరింట్లో ఓడింది.

## చెన్నై సూపర్ కింగ్స్ కు పొంచివున్న పెద్ద గండం: ఆర్సీబీ హీరో కమ్ బ్యాక్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అభిమానులకు శుభవార్త అందింది. జట్టు స్టార్ ఫాస్ట్ బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ ఆరోగ్యం మెరుగుపడింది. ఆదివారం చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగే కీలక మ్యాచ్‌లో ఆడటం దాదాపుగా ఖాయమైంది. జోష్ రాక ఆర్సీబీ క్యాంప్ లో జోష్ నింపింది. సాయంత్రం 7: 30 గంటలకు బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో జరిగే ఈ మ్యాచ్ కోసం హేజిల్ వుడ్ నెట్స్ లో శ్రమిస్తోన్నాడు. నిజానికి హేజిల్‌వుడ్ గత వారం 2026 సీజన్ కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కలిశాడు. కాలి కండరాలు పట్టేయడం, ఇతరత్రా గాయాల వల్ల సన్‌రైజర్స్ హైదరాబాద్ తో జరిగిన తొలి మ్యాచ్‌కు అందుబాటులో లేడు. సీజన్ ఓపెనర్‌ను మిస్ అయినప్పటికీ, అతను చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగే మ్యాచ్ లో ఆడటం దాదాపుగా ఖాయమైనట్టే. అతని రాకతో జట్టు బౌలింగ్ డిపార్ట్ మెంట్ మరింత బలపడుతుంది. 2025 సీజన్‌లో హేజిల్‌వుడ్ అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. ఆ సీజన్‌లో అతను 22 వికెట్లు తీసి, జట్టు తొలి ఐపీఎల్ టైటిల్‌ను గెలిపించడంలో కీలకపాత్ర పోషించాడు. ఈ సీజన్ కోసం అతనిని రూ. 12.50 కోట్లకు రిటైన్ చేసుకుంది ఆర్సీబీ



ఫ్రాంఛైజీ. గాయాల కారణంగా తొలి మూడు మ్యాచ్ లకు అందుబాటులో ఉండట్లేదని తొలత భావించినా, అతను అద్భుతంగా రికవరీ అవుతున్నాడు. రేపటి మ్యాచ్ లో బరిలోకి దిగడానికి సిద్ధంగా ఉన్నాడు. దీనిపై రెవ్‌స్పోర్ట్జ్ ఓ ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. జోష్ హేజిల్‌వుడ్ పునరాగమనం అత్యంత చేరువలో ఉందని తెలిపింది. ముందుగా అనుకున్నదాని కంటే కూడా అతను చాలా ఫాస్ట్ గా రికవరీ అవుతున్నాడని, దాదాపు గంట సేపు నెట్స్‌లో నిలకడగా, విరామం లేకుండా బౌలింగ్ చేశాడని తెలిపింది. చక్కటి రిథమ్, లైన్ అండ్ లెంగ్త్ తో బంతులను సంధించాడు. మొదట కొన్ని ఫుల్లర్లు, ఆ తర్వాత గుడ్ లెంగ్త్ బంతులను విసిరాడు.

# మనోడు మళ్లీ మొదటికొచ్చాడు భయ్యా ట్రీట్మెంట్ ఇస్తే గానీ

ఐపీఎల్ 2026లో భాగంగా చెపాక్‌లో జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌పై 5 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది ఈ సీజన్‌లో వరుసగా రెండో ఓటమి. అం తుకు ముందు జరిగిన మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో కూడా ఓడిపోయిందీ ఎల్లో ఆర్మీ. పంజాబ్ కింగ్స్ వరుసగా రెండో విజయాన్ని అందుకుంది. హ్యాట్రిక్ దిశగా సాగుతోందా జట్టు ప్రస్థానం. తన హోమ్ గ్రౌండ్ లో వరుసగా ఆరు మ్యాచ్ లల్లో ఓడిపోయింది. చెన్నై చెపాక్ ఎంఏ చిదంబరం స్టేడియంలో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది పంజాబ్ కింగ్స్. తొలుత బ్యాటింగ్ కు దిగిన చెన్నై సూపర్ కింగ్స్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 209 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. ఓపెనర్



సంజు శాంసన్ మళ్లీ విఫలం అయ్యాడు. ఏడు పరుగులకే అవుట్ అయ్యాడు. మరోసారి నిరాశపరిచాడు. రాజస్థాన్ రాయల్స్ తో జరిగిన తొలి మ్యాచ్ లోనూ సంజు విఫలమైన విషయం తెలిసిందే. ఆరు పరుగులకే వెను దిరిగాడు. ఇది విమర్శలకు దారి తీస్తోంది. రాజస్థాన్ రాయల్స్ నుండి శాంసన్ చెన్నైకి మారడం పట్ల భారీ అంచనాలు నెలకొన్నాయి. ము ఖ్యగా సీఎస్కేతో ఓ కొత్త శకంలోకి అడు గుపెడుతున్నాడనే అంచనాలు వ్యక్తం అయ్యాయి. టీ20 వరల్డ్ కప్ లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు గెలుచుకున్న నేపథ్యంలో ఈ అంచనాలు మరింత పెరిగాయి. అ వన్నీ నీరుగారినట్టయింది. మొదటి రెండు మ్యాచ్‌లలో వరుసగా 6, 7 పరుగులు మాత్రమే చేయడం అతని ఫామ్‌పై తీవ్ర చర్చకు దారితీసింది.


## లాభాలెన్నో.. నష్టాలూ అంతే ఇప్పుడు కొనడం మంచిదేనా

ప్రస్తుతం అంతర్జాతీయంగా నెలకొన్న యుద్ధ మేఘాలు, ఆర్థిక అస్థిరత మధ్య పసిడి, వెండి ధరలు ఇన్వెస్టర్లను ఉత్కంఠకు గురిచేస్తున్నాయి. సాధారణంగా ప్రపంచం సంక్షోభంలో ఉన్నప్పుడు బంగారం సురక్షితమైన పెట్టుబడిగా మారుతుంది. కానీ, ప్రస్తుతం జరుగుతున్న ఇరాన్ యుద్ధ సమయంలో బంగారం ధరలు అనూహ్యంగా తగ్గడం అందరినీ ఆశ్చర్య పరుస్తోంది. ఈ తరుణంలో ఇన్వెస్టర్ల చూపు వెండిపై పడింది. నేడు కేజీ వెండి ధర రూ. 2,55,000కు చేరుకోవడం మార్కెట్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. వెండి ఎందుకు ఆకర్షణీయంగా మారుతోంది? ఇన్వెస్టర్లు ఏం చేయాలి పెట్టుబడిదారులు బంగారం, వెండి ధరలను పోల్చడానికి 'గోల్డ్-సిల్వర్ రేషియో'ను ఉపయోగిస్తారు. అంటే ఒక తులం బంగారం ధరతో ఎన్ని తులాల వెండిని కొనవచ్చు అని ఇది చెబుతుంది. ప్రస్తుతం ఈ రేషియో 60 పైన ఉంది. చరిత్రను పరిశీలిస్తే ఈ రేషియో 40 నుంచి 70 మధ్య ఊగిసలాడుతుంటుంది.




రేషియో 60 పైన ఉందంటే, బంగారంతో పోలిస్తే వెండి ధర చాలా తక్కువగా ఉందని అర్థం. అందుకే నిపుణులు వెండిని ఇప్పుడు ఒక మంచి పెట్టుబడి అవకాశంగా చూసు న్నారు. బంగారం కేవలం ఆభరణాలకే పరిమితం కాగా, వెండికి పారిశ్రామికంగా భారీ డిమాండ్ ఉంది. ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, పునరుత్పాదక ఇంధనం సోలార్ ప్యానెల్స్ తయారీలో వెండి పాత్ర కీలకం. గ్రీన్ ఎనర్జీకి ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యత పెరుగుతుండటంతో వెండికి 'స్ట్రక్చరల్ టెయిల్ విండ్'లభిస్తోంది.

## ఆస్ట్రేలియా వెళ్లిపోయిన ఎస్ఆర్‌హెచ్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్.. మళ్లీ తిరిగి జట్టులోకి వస్తాడా..



సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) జట్టు ఫుల్‌టైమ్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ తన స్వదేశమైన ఆస్ట్రేలియా తిరిగి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. అయితే, ఆయన త్వరలోనే తిరిగి వస్తారని ఎస్ఆర్‌హెచ్ వర్గాలు తెలిపాయి. ఆస్ట్రేలియా కెప్టెన్ అయిన ప్యాట్ కమిన్స్ ఐపీఎల్‌లో ఎస్ఆర్‌హెచ్ టీమ్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. అయితే, ఆయన కొంతకాలంగా వెన్నునొప్పి సమస్యతో బాధపడుతున్నారు. ఈ కారణంగానే ఇటీవల ఆస్ట్రేలియా ఆడిన టీ20 వరల్డ్ కప్ సహా అంతర్జాతీయ మ్యాచులకు దూరమయ్యాడు. ఇప్పుడు ఐపీఎల్‌లో కూడా కొన్ని మ్యాచులకు దూరం కానున్నాడు. ఇప్పటికే మొదటి రెండు మ్యాచుల్లో ఆడలేదు. అతడికి సమస్య ఉన్నప్పటికీ, ఇప్పటిదాకా ఎస్ఆ ర్‌హెచ్ జట్టుతోనే ఉన్నాడు. టోర్నీ ప్రారం భానికి ముందే జట్టుతో చేరాడు. నెట్స్‌లో ప్రాక్టీస్ కూడా చేస్తున్నాడు. అయితే, తాజాగా అతడు ఆస్ట్రేలియా తిరిగి వెళ్లినట్లు తెలు స్తోంది. క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) నిబంధనల మేరకు కమిన్స్ ఆ దేశం తిరిగి వెళ్లాడు. అతడు ఏ టోర్నీలో ఆడాలన్నా సీఏ అనుమతి తప్పనిసరి. ఇందుకోసం అతడు ఫిట్‌నెస్ నిరూపించుకోవాలి. దీనికోసం అక్కడ వైద్య పరీక్షలకు హాజరవ్వాలి. ఈ నేపథ్యంలో వెన్నునొప్పితో బాధపడుతున్న కమిన్స్‌కు వైద్య పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. ఆస్ట్రేలియా వెళ్లిన కమిన్స్ అక్కడ సీఏ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు చేయించుకుంటారు. కమిన్స్ పూర్తిగా కోలుకున్నట్లు భావిస్తే ఐపీఎల్‌లో ఆడేందుకు సీఏ అనుమతిస్తుంది. ప్రస్తుతం కమిన్స్ కోలుకున్నట్లు తెలుస్తోంది. అక్కడ పరీక్షల అనంతరం సీఏ ఆడుతాడు.

# అదానీ స్పీడ్ మామూలుగా లేదుగాభారత లాజిస్టిక్స్‌లో సరికొత్త చరిత్ర



అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ ఓ అద్భుతమైన మైలురాయిని అధిగ మించింది. అదానీ పోర్ట్స్ సంస్థ ఏకంగా 500 మిలియన్ టన్నుల కార్గో హ్యాండ్లింగ్ సామర్థ్యాన్ని చేరుకుని, భారత మౌలిక సదుపాయాల రంగంలో తన ఆధిపత్యాన్ని చాటుకుంది. అహ్మదాబాద్‌లోని అదానీ కార్పొరేట్ హౌస్‌లో జరిగిన కార్యక్రమంలో గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ ఈ విజయాన్ని అధికారికంగా ప్రకటించారు. దార్శనికతకు దక్కిన ప్రతిఫలం ఈ సందర్భంగా అదానీ పోర్ట్స్ చైర్మన్ గౌతమ్ అదానీ మాట్లాడుతూ.. ఈ 500 మిలియన్ టన్నుల లక్ష్యం కేవలం ఓ సంఖ్య మాత్రమే కాదని, ఇది తమ సంస్థ పట్టుదల, సామూహిక కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. 1990వ దశకంలో ముంద్రా పోర్ట్ అభివృద్ధిని ప్రారంభించినప్పుడు కనీస సౌకర్యాలు కూడా లేవని.. కానీ దృఢ నిశ్చయం, ఆశావాదంతో ముందుకు సాగడం వల్లే నేడు ఈ స్థాయికి చేరుకున్నామని గౌతమ్ అదానీ గుర్తు చేసుకున్నారు. అంతర్జాతీయ స్థాయిలో విస్తరణముంద్రా పోర్ట్‌తో ప్రారంభమైన అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ ప్రస్థానం నేడు భారత్‌తో పాటు అంతర్జాతీయంగా కూడా విస్తరించింది. ప్రస్తుతం ఆస్ట్రేలియా, ఇజ్రాయెల్, శ్రీలంక, టాంజానియా వంటి దేశాలతో కలిపి మొత్తం 19 పోర్టులు, టెర్మినల్స్‌తో కూడిన భారీ నెట్‌వర్క్‌ను ఈ సంస్థ కలిగి ఉంది. కార్గో ప్రవాహాన్ని మెరుగుపరచడం, పారిశ్రామిక వృద్ధిని పెంచడమే లక్ష్యంగా ఓ సమగ్ర లాజిస్టిక్స్ వ్యవస్థను నిర్మించినట్లు గౌతమ్ అదానీ వెల్లడించారు. అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ విజయ ప్రస్థానంలో గ్రౌండ్ లెవల్‌లో పనిచేసే సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని గౌతమ్ అదానీ కొనియాడారు. క్రేన్ ఆపరేటర్లు, మెరైన్ స్టాఫ్, లాజిస్టిక్స్ ప్లానర్లు, నిర్వ హణ బృందాలతో పాటు వలస కార్మికుల అంకితభావం సంస్థకు వెన్నెముకగా నిలిచిందని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సం స్థలో నిర్ణయాధికారాన్ని మరింత వేగ వంతం చేసేందుకు మూడు అంచెల విధానాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## స్లో ఓవర్ రేట్.. శ్రేయాస్ అయ్యర్‌కు రెండోసారి ఫైన్



ఐపీఎల్‌లో భాగంగా శుక్రవారం చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ జట్టు అయిదు వికెట్ల తేడాతో విజయాన్ని నమోదు చేసింది. ఆ మ్యాచ్‌లో పంజాబ్ కెప్టెన్ అద్భుతమైన హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. అయితే ఈ మ్యాచ్‌లో పంజాబ్ జట్టు స్లో ఓవర్ రేట్‌కు పాల్పడింది. దీంతో పంజాబ్ కెప్టెన్ అయ్యర్ జరిమానా విధించారు. 24 లక్షల ఫైన్ విధిస్తున్నట్లు ఐపీఎల్ పేర్కొన్నది. ఈ సీజన్‌లో రెండోసారి పంజాబ్ జట్టు ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు పాల్పడింది. ఐపీఎల్‌లోని ఆర్టికల్ 2.22 ప్రకారం పంజాబ్ కింగ్స్ తప్పిదం చేసినట్లు ఐపీఎల్ పేర్కొన్నది.

# నేను సౌరవ్ గంగూలీని కాదేమో.. కానీ కచ్చితంగా బెంగాలీనే : టెన్నిస్ దిగ్గజం లియాండర్ పేస్

భారత టెన్నిస్ దిగ్గజం లియాండర్ పేస్ బెంగాలీ కాదంటూ వస్తున్న విమర్శలపై ఆయన స్పందించారు. తాను సౌరవ్ గంగూలీ ని కాదేమోగానీ కచ్చితంగా బెంగాలీనే అని చెప్పారు. పశ్చిమబెంగాల్ లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఇటీవల బీజేపీలో చేరిన పేస్.. ఎన్నికల ప్రచారంలో భాగంగా బహిరంగ కార్యక్రమాలకు వెళ్లినప్పుడు 'మీరు బెంగాలీయేనా' అనే ప్రశ్నలు ఎదుర్కొంటున్నారు. దీనపై పేస్ స్పందిస్తూ.. మీరు బెంగాలీయేనా అనే ప్రశ్న ఎదురైనప్పుడు తనకు చాలా బాధగా ఉంటుందని అన్నారు.

అయితే తన కుటుంబానికి పోర్చుగీస్ మూలాలు ఉన్నాయని తెలిపారు. తనవి మాత్రం భారతీయ మూలాలే అని స్పష్టంచేశారు. తాను కోల్‌కతాలో పుట్టానని, తన టెన్నిస్ ప్రయాణం సౌత్ క్లబ్‌లో ప్రారంభమైందని చెప్పారు. ఇక్కడి లా మార్టినియర్ పాఠశాలలో చదువుకున్న తాను, కోల్‌కతా నగర మైదానాల్లోనే ఆడుకున్నానని అన్నారు. ఈ నగరానికి గొప్ప క్రీడా చరిత్ర ఉందని కొనియాడారు. కానీ ప్రస్తుత బెంగాల్ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించడం లేదని విమర్శించారు. పోయిన సంవత్సరం అర్జెంటినా ఫుట్‌బాల్ క్రీడాకారుడు లియోనల్ మెస్సీ కోల్‌కతాలో పర్యటించిన సమయంలో చోటుచేసుకున్న గందరగోళాన్ని ఈ సందర్భంగా పేస్ ప్రస్తావించారు.


బెంగాల్ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని సరిగ్గా నిర్వహించలేదని ఆరోపించారు. క్రీడారంగానికి చెందినవారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ఉంటే పరిస్థితులు మరోలా ఉండేవని అభిప్రాయపడ్డారు.



## నేనేమైనా ఓవర్‌సీస్ ప్లేయర్‌నా.. నన్నెందుకు అడుగుతున్నారు: విరాట్ కోహ్లీ


రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు ప్లేయర్ విరాట్ కోహ్లీపై సోషల్ మీడియా వెరైటీ రూమర్స్ నడుస్తున్నాయి. ఆర్సీబీ జట్టులో అయిదుగురు విదేశీ ప్లేయర్లు ఉన్నారని, దాంట్లో విరాట్ కోహ్లీ కూడా ఒకరని ఆన్‌లైన్‌లో ట్రోల్స్ జరుగుతున్నాయి. చాన్నాళ్ల నుంచి విరాట్ లండన్‌లోనే ఉంటున్న విషయం తెలిసిందే. దీంతో అతనిపై ఆ పుకార్లు పుట్టాయి. అయితే ఆర్సీబీ క్రికెటర్ విరాట్ కోహ్లీ దీనిపై క్లారిటీ ఇచ్చారు. తనపై వస్తున్న జోక్స్ అతను చెక్ పెట్టేశాడు. తానేమీ ఓవర్‌సీస్ ప్లేయర్ కాదన్నారు. ఆర్సీబీ హోస్ట్ దనిష్ సైత్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అతను ఈ విషయాన్ని చెప్పాడు. ఆర్సీబీ జట్టులో అయిదుగురు విదేశీ క్రికెటర్లు ఉన్నారని విమర్శలు వస్తున్నట్లు హోస్ట్ అడిగిన ప్రశ్నకు కోహ్లీ సమాధానం ఇచ్చాడు. ఆ ప్రశ్నకు కోహ్లీ నవ్వుతూ.. నాకు తెలియదు, నన్ను ఎందుకు అడుగుతున్నారు, విదేశీ ఆటగాళ్లను అడగండి, నేనేమీ విదేశీ ప్లేయర్‌ను కాదు, నేనేమైనా ఓవర్‌సీస్ ప్లేయర్‌నా అని కోహ్లీ ఎదురు ప్రశ్న వేశారు.

2026 ఐపీఎల్‌లో హైదరాబాద్‌తో జరిగిన ఫస్ట్



మ్యాచ్‌లో కోహ్లీ 38 బంతుల్లో 69 రన్స్ చేశాడు. ఆ ఇన్నింగ్స్‌లో అతను అయిదు సిక్సర్లు, నాలుగు ఫోర్లు కొట్టాడు. ప్రస్తుతం కోహ్లీ టాప్ ఫామ్‌లో ఉన్నట్లు కనిపిస్తున్నాడు. కానీ, అతను జనవరిలో చివరి వన్డే ఆడిన తర్వాత నేరుగా లండన్‌కు వెళ్లిపోయాడు. అక్కడే అతను తన ఫ్యామిలీతో కలిసి ఉంటున్నాడు. ఇండియాను అతను రాలేదు. దీంతో కోహ్లీ ఓ విదేశీ ప్లేయర్ అయిపోయినట్లు సోషల్ మీడియాలో అతనిపై విమర్శలు వచ్చాయి. ఇక గత ఏడాది ఐపీఎల్ ట్రోఫీని సొంతం చేసుకున్న తర్వాత తన మనసు తేలికైందన్నారు. అయితే వంద శాతం ఫిట్‌నెస్ లేకుంటే తాను క్రికెట్ మైదానంలో అడుగుపెట్టబోనన్నాడు.

# ‘బైకర్’పై నాగార్జున ప్రశంసల వర్షం .. స్పోర్ట్స్ డ్రామాకు హిట్ టాక్




శర్వానంద్ హీరోగా తెరకెక్కిన స్పోర్ట్స్ డ్రామా ‘బైకర్’ విడుదలైన మొదటి రోజు నుంచే మంచి స్పందనను సొంతం చేసుకుంది. మోటోక్రాస్ రేసింగ్ నేపథ్యంతో రూపొందిన ఈ చిత్రం భారతీయ సినీ పరిశ్రమలో వినూత్న ప్రయత్నంగా నిలుస్తోంది. దర్శకుడు అభిలాష్ రెడ్డి ఈ చిత్రాన్ని భావోద్వేగాలు, యాక్షన్, టెక్నికల్ విలువలతో మిక్స్ చేస్తూ తెరకెక్కించగా, ప్రేక్షకుల నుంచి పాజిటివ్ టాక్ వస్తోంది.యువీ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మితమైన ఈ సినిమాలో శర్వానంద్ హీరోగా నటించగా, మాళవిక నాయర్ హీరోయిన్‌గా కనిపించారు. సీనియర్ నటుడు రాజశేఖర్ కీలక పాత్రలో మెప్పించారు. ముఖ్యంగా రేసింగ్ సన్నివేశాలు, క్లైమాక్స్ ఎపిసోడ్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి.

ఈ సినిమా చూసిన కింగ్ అక్కినేని నాగార్జున సోషల్ మీడియా వేదికగా చిత్ర బృందాన్ని అభినందించారు. బైకర్ అనేది కుటుంబ భావోద్వేగాలు, సంబంధాలను ఎంతో అందంగా చూపించిన చిత్రం. రేసింగ్ సీన్స్, క్లైమాక్స్ అద్భుతంగా తీర్చిదిద్దారు. టెక్నికల్‌గా కూడా సినిమా చాలా స్ట్రాంగ్‌గా ఉంది అని ప్రశంసించారు. అలాగే, అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిల్మ్ అండ్ మీడియా విద్యార్థి అయిన దర్శకుడు అభిలాష్ రెడ్డి ఈ కథను ఇంత మెచ్యూరిటీతో తెరకెక్కించడం గర్వకారణమని నాగార్జున పేర్కొన్నారు. మొత్తం చిత్రబృందానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.నాగార్జున ప్రశంసలపై దర్శకుడు అభిలాష్ రెడ్డి స్పందిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. మీ మాటలు మా టీమ్‌కు ఎంతో విలువైనవి. అన్నపూర్ణ ఫిల్మ్ అండ్ మీడియా కాలేజీ స్టూడెంట్‌గా మీ నుంచి ఇలాంటి ప్రశంసలు అందుకోవడం నాకు ప్రత్యేకంగా ప్రేరణనిస్తోంది అని అన్నారు. ఈ సినిమాలోని భావోద్వేగాలు, అనుబంధాలు, టెక్నికల్ అంశాలు ప్రేక్షకులకు నచ్చడం సంతోషంగా ఉందని, నాగార్జునలాంటి లెజెండ్ నుంచి వచ్చిన ప్రోత్సాహం తనకు మరింత ఉత్సాహాన్ని ఇస్తుందని అభిలాష్ తెలిపారు. ‘బైకర్’ సినిమా కథ, రేసింగ్ ఎలిమెంట్స్, భావోద్వేగాలు కలగలిపి వినూత్న ప్రయత్నంగా నిలుస్తూ బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధించే దిశగా దూసుకుపోతోంది బైకర్ చిత్రం.

# అల్లరి నరేశ్ ‘కనక దుర్గ’ గ్రాండ్ లాంచ్.. ఓపెనింగ్‌కి వచ్చిన టాలీవుడ్ లేడి సూపర్ స్టార్స్ ఎవరంటే..



టాలీవుడ్ అల్లరోడు అల్లరి నరేశ్ హీరోగా రూపొందుతున్న తాజా చిత్రం కనక దుర్గ ఘనంగా ప్రారంభమైంది. విభిన్నమైన కథాంశంతో తెరకెక్కుతున్న ఈ సినిమాకు ప్రదీప్ మద్దాలి దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల నిర్వహించిన పూజా కార్యక్రమాలతో ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ వేడుకకు మెగాస్టార్ కుటుంబం తరఫున సురేఖ ముఖ్య అతిథిగా హాజరై కెమెరా స్విచ్ ఆన్ చేసి చిత్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఆమె సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం చిత్ర యూనిట్‌కు మంచి శుభారంభంగా మారింది. ఈ వేడుకలో సినీ రంగానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొని చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య ంగా దిల్ రాజు కుటుంబ సభ్యులు ఆయన భార్య తేజస్విని, కుమార్తె హన్షిత రెడ్డి, అలాగే స్వప్న దత్, అల్లరి నరేశ్ భార్య విరూప తదితరులు ఒకే వేదికపై కనిపించడం ఆకర్షణగా నిలిచింది.‘కనక దుర్గ’ అనే పవర్‌ఫుల్ టైటిల్‌తో వస్తున్న ఈ చిత్రం కథ పరంగా బలమైన కంటెంట్‌తో రూపొందుతున్నట్లు సమాచారం.

అల్లరి నరేశ్ తన కెరీర్‌లో మరోసారి కొత్త కోణాన్ని చూపించబోతున్నారని సినీ వర్గాలు భావిస్తున్నాయి. కామెడీకి ప్రసిద్ధి చెందిన ఆయన, ఇటీవలి కాలంలో విభిన్న పాత్రలను ఎంచుకుంటూ నటుడిగా తన పరిధిని విస్తరించుకుంటున్నారు. ప్రారంభోత్సవానికి సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రముఖుల సమక్షంలో జరిగిన ఈ గ్రాండ్ లాంచ్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. చిత్ర యూనిట్ త్వరలోనే రెగ్యులర్ షూటింగ్‌ను ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. కథ, నటీనటులు, టెక్నికల్ టీమ్‌పై మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించే అవకాశం ఉంది. మొత్తానికి, కనక దుర్గ చిత్రం ప్రారంభ దశ నుంచే మంచి బజ్ సృష్టించడంతో, అల్లరి నరేశ్ అభిమానులు ఈ సినిమాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. గత కొంత చూస్తున్నారు.

# దుమ్మురేపిన ‘రాకాస’ ఫస్ట్ డే కలెక్షన్స్ ... సంగీత్ శోభన్ హారర్ కామెడీకి పాజిటివ్ టాక్



యంగ్ హీరో సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించిన హారర్ కామెడీ ఎంటర్‌టైనర్ రాకాస థియేటర్లలో మంచి స్పందనను అందుకుంటోంది. విడుదలైన మొదటి రోజే పాజిటివ్ టాక్ సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్ నమోదు చేసింది. ప్రీమియర్స్‌తో కలిపి ‘రాకాస’ చిత్రం వరల్డ్‌వైడ్‌గా సుమారు రూ. 5.6 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. ఇండియాలో మాత్రమే రూ. 2.60 కోట్ల నెట్ కలెక్షన్స్ నమోదు చేసినట్లు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి.

తొలి రోజు థియేటర్లలో 36 శాతం ఆక్యుపెన్సీ నమోదైంది. వీకెండ్ కావడంతో ఈ సినిమా కలెక్షన్స్ మరింత పెరిగే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.సినిమాకు వస్తున్న స్పందనపై నిర్మాత నిహారిక కొణిదెల ఆనందం వ్యక్తం చేశారు. పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ మూవీని ఎంజాయ్ చేస్తున్నారు. ఓవర్సీస్‌లో కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది అని తెలిపారు. ఇటీవల మూవీ టీం సక్సెస్ మీట్ నిర్వహించి విజయోత్సవాలు జరుపుకుంది. ఈ చిత్రానికి మానస శర్మ దర్శకత్వం వహించారు. ప్రధాన పాత్రల్లో సంగీత్ శోభన్, నయన్ సారికతో పాటు గెటప్ శ్రీను, వెన్నెల కిశోర్, బ్రహ్మాజీ, తనికెళ్ల భరణి, ఆశిష్ విద్యార్థి, అన్నపూర్ణ తదితరులు కీలక పాత్రలు పోషించారు. జీ స్టూడియోస్ సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మించారు.గ్రామంలో ఉన్న ఓ పాడుబడిన కోటలో వందల ఏళ్లకు ఒకసారి మేల్కొనే రాక్షసుడు కథకు కేంద్రబిందువుగా ఉంటుంది. గ్రామస్తులు నమ్మే ఆచారం ప్రకారం... ఆ రాక్షసుడికి బలి ఇస్తే గ్రామం క్షేమంగా ఉంటుందని విశ్వసిస్తారు. ఈ క్రమంలో హీరో వీరు (సంగీత్ శోభన్)ను కోటలోకి పంపే పరిస్థితి వస్తుంది. అతను ఆ ప్రమాదం నుంచి ఎలా బయటపడతాడు? అతని స్నేహితులు ఎలా సహాయపడతారు? అన్నది కథలో ఆసక్తికరంగా మలిచారు. రాకాస చిత్రం హారర్ -- కామెడీ మిశ్రమంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.

# టీ షాప్ కూల్చివేతపై నటుడు పీలా గంగాధర్ ఆవేదన...జీహెచ్ఎంసీ చర్యలపై ప్రశ్నలు




టాలీవుడ్‌లో రెండున్నర దశాబ్దాలుగా గుర్తుండిపోయే పాత్రలతో ప్రేక్షకులను అలరించిన నటుడు పీలా గంగాధర్ ప్రస్తుతం జీవిత పోరాటంలో కఠిన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. సినిమాల్లో అవకాశాలు తగ్గిపోవడంతో జీవనోపాధి కోసం ప్రారంభించిన చిన్న వ్యా పారం కూడా ఇప్పుడు ప్రమాదంలో పడింది. హైదరాబాద్‌లోని శ్రీనగర్ కాలనీలో గంగాధర్ ఏర్పాటు చేసుకున్న టీ షాప్‌ను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఇటీవల కూల్చివేయడం కలకలం రేపింది. ఈ ఘటనపై గంగాధర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో వీడియో విడుదల చేశారు.దాదాపు రూ. 3 లక్షల పెట్టుబడితో ఈ చిన్న వ్యాపారాన్ని ప్రారంభించినట్లు గంగాధర్ తెలిపారు. సరైన కారణం చెప్పకుండానే అధికారులు కొద్ది సెకన్లలో తన షాప్‌ను కూల్చివేశారని ఆరోపించారు. నేను ఒక నటుడిని... బతుకు తెరువు కోసం ఈ టీ షాప్ పెట్టుకున్నాను. ఎవరికీ ఇబ్బంది లేకుండా పక్కగా బండి పెట్టుకున్నా అయినా ఇలా చేయడం బాధాకరం అని ఆయన వాపోయారు.

ఈ విషయంపై గంగాధర్ మాట్లాడుతూ తాను ఇప్పటికే వెండార్ లైసెన్సు, ఎన్.ఓ.సి కూడా తీసుకున్నానని చెప్పారు. జీహెచ్ఎంసీ కార్యాలయానికి వెళ్లి అన్ని అనుమతులు పొందిన తర్వాతే షాప్ ఏర్పాటు చేసుకున్నానని తెలిపారు. అయినప్పటికీ కూల్చివేత సమయంలో అధికారులు స్పష్టమైన కారణం చెప్పలేదని, తనను సరైన విధంగా వినకుండా చర్య తీసుకున్నారని ఆరోపించారు. గంగాధర్ కుటుంబ పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉంది. ఆయన తల్లిదండ్రులు అనారోగ్యంతో బాధపడుతుండగా, అన్నయ్య బ్రెయిన్ స్ట్రోక్‌తో ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. అక్కకు కూడా ఆరోగ్య సమస్యలు ఉన్నాయని వెల్లడించారు. సినిమాలతో పాటు ఈ టీ షాప్ ద్వారా వచ్చే ఆదాయమే కుటుంబానికి ప్రధాన ఆధా ం అని, ఇప్పుడు అది లేకపోవడంతో భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేశారు. ఒంగోలు నుంచి హైదరాబాద్‌కు వచ్చి మొదట ఒక ప్రముఖ నటుడి ఇంట్లో సెక్యూరిటీ గార్డుగా పనిచేసిన గంగాధర్... తర్వాత తన కష్టంతో సినీ రంగంలోకి ప్రవేశించారు.

# షూటింగ్ లో ఉన్న ఇండియాలోనే అత్యంత ఖరీదైన టాప్-5 చిత్రాలు




భారతీయ చలనచిత్ర పరిశ్రమ ప్రస్తుతం ఒక స్వర్ణయుగంలో ఉందని చెప్పొచ్చు. హాలీవుడ్ స్థాయికి ధీటుగా, అవసరమైతే వారికంటే ఎక్కువ బడ్జెట్ తో ఎక్కడా రాజీపడకుండా భారీ వ్యయంతో సినిమాలు రూపొందిస్తున్నారు మన నిర్మాత, దర్శకులు. ఇవన్నీ రాబోయే రోజుల్లో అంతర్జాతీయంగా బాక్సాఫీస్‌ను షేక్ చేయడం ఖాయమంటున్నారు. రణ్‌బీర్ కపూర్ ‘రామాయణ’ మొదలుకొని రాజమౌళి ‘వారణాసి’ వరకు.. అత్యంత ఖరీదైన టాప్-5 చిత్రాలను పరిశీలిద్దాం.రణబీర్ కపూర్ రాముడిగా, సాయిపల్లవి సీతగా, నితీష్ తివారీ దర్శకత్వంలో రూ. 4వేల కోట్ల భారీ బడ్జెట్ తో రెండు భాగాలుగా రాబోతోంది రామాయణ. ఇందులో రావణాసురుడిగా యష్ నటిస్తున్నారు. 2026 దీపావళికి ఒక భాగం, 2027 దీపావళికి ఒక భాగం విడుదల కాబోతోంది. మల్హోత్రాతోపాటు యష్ కూడా నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్‌లో వస్తున్న ‘వారణాసి’ రెండో స్థానంలో ఉంది. రూ. 1500 కోట్ల బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ అడ్వెంచర్ యాక్షన్ డ్రామాలో ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా 120 దేశాల్లో ఈ సినిమా విడుదల కాబోతోంది. 2027 ఏప్రిల్ 7వ తేదీన విడుదల చేయనున్నట్లు రాజమౌళి ప్రకటించారు.ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, కోలీవుడ్ మాస్ డైరెక్టర్ అట్లీ కుమార్ కాంబినేషన్‌లో వస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ రూ. 900 కోట్లతో తెరకెక్కుతోంది. దీపికా పదుకొణె కథానాయికగా నటిస్తోంది. అట్లీకి తెలుగులో ఇదే మొదటి సినిమా కావడం విశేషం. 2027లో ప్రేక్షకుల ముందుకు రానుంది.ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ సృష్టించిన విజువల్ వండర్ ‘కల్కి’కి సీక్వెల్ మరింత భారీస్థాయిలో రాబోతోంది. దీని బడ్జెట్ రూ. 700 కోట్లుగా ఉంది. పార్ట్-2లో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారు. దీపికా పదుకొణె తప్పుకోవడంతో సాయి పల్లవి నటిస్తుందనే వార్తలు వస్తున్నాయి. దీనిపై అంచనాలు భారీగా ఉన్నాయి.రాకింగ్ స్టార్ యష్ ప్రధాన పాత్రలో గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో వస్తున్న ‘టాక్సిక్’ రూ. 600 కోట్ల బడ్జెట్‌తో నిర్మితమవుతోంది. కియారా అద్వానీ, నయనతార వంటి భారీ తారాగణం ఉన్న ఈ చిత్రం వాస్తవానికి కావాల్సి ఉంది.

# విడాకులు తీసుకుంటున్న శర్వానంద్.. సోషల్ మీడియాలో పెళ్లి ఫొటోలు డిలిట్




యంగ్ హీరో శర్వానంద్ సంక్రాంతికి ‘నారీ నారీ నడుమ మురారి’తో ఒరిజినల్ హిట్ కొట్టారు. ఇప్పుడు వేసవిలో ‘బైకర్’ చిత్రంతో బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు రాబడు తున్నారు. విమర్శకుల ప్రశంసలు, ఆడియన్స్ రెస్పాన్స్‌తో శర్వానంద్ ఫుల్ జోష్‌లో ఉన్నారని చెప్పొచ్చు. కెరీర్ పరంగా అంతా బాగుందనుకుంటున్న తరుణంలో ఆయన వ్యక్తిగత జీవితంపై నీలినీడలు కమ్ముకున్నాయి.అన్ని ఫొటోలు తీసేసాడు శర్వానంద్ తన భార్య రక్షిత రెడ్డితో విడిపోతున్నారనే ప్రచారం గతంలో కూడా సాగింది. అయితే తాజాగా చోటుచేసుకున్న ఒక పరిణామం ఆ అనుమానాలను బలపరుస్తోంది. శర్వానంద్ తన సోషల్ మీడియా ఖాతాల నుంచి, ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ నుంచి పెళ్లి ఫోటోలను, భార్, కుమార్తెతో దిగిన ఫోటోలను పూర్తిగా తొలగించారు. ప్రస్తుతం ఆయన ప్రొఫైల్‌లో కేవలం శర్వా వ్యక్తిగత ఫోటోలు, సినిమా ప్రమోషన్లకు సంబంధించిన కంటెంట్ మాత్రమే కనిపిస్తోంది. సాధారణంగా సెలబ్రిటీలు తమ భాగస్వామితో విడిపోవాలనుకున్నప్పుడు చేసే మొదటి పని ఇదే కావడంతో, శర్వా నంద్ కూడా విడిపోవడానికి సిద్ధమయ్యారని నెటిజన్లు కూడా ఫిక్స్ అయి పోయవారు. 2023లో రక్షిత రెడ్డితో అట్టహాసంగా జరిగిన వివాహ వేడుక చూడముచ్చటగా అనిపించింది. ఏడాది తిరగకముందే మనస్పర్థలు మొదలైనట్లు సమాచారం. గత కొంతకాలంగా రక్షిత రెడ్డి, శర్వానంద్ విడివిడిగా ఉంటున్నారని, ఇద్దరి మధ్య అభిప్రాయ భేదాలు తలెత్తాయని తెలుస్తోంది. గతంలో ఇలాంటి వార్తలు వచ్చిన పుడు శర్వా టీమ్ ఖండించినప్పటికీ, ఇప్పుడు ఫోటోలు డిలీట్ చేయడం చూస్తుంటే పరిస్థితి చేయి దాటిపోయిందని అర్థమవుతోంది. ఒకవైపు ‘బైకర్’ సక్సెస్ మీట్స్‌లో పాల్గొంటున్న శర్వానంద్, ఈ విడాకుల రూమర్స్‌పై మాత్రం ఎక్కడా స్పందించడం లేదు. ఈ మౌనం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది.క్యారెక్టర్ ఆర్టిస్ట్ నుండి స్టార్ హీరోగా ఎదిగి, ఎన్నో క్లాసిక్ హిట్లు ఇచ్చిన శర్వానంద్.. తన పర్సనల్ లైఫ్‌లో ఎదురైన ఈ సంక్షోభాన్ని ఎలా అధిగమిస్తారో చూడాలి. అయితే సినీ ప్రియులు మాత్రం శర్వా, రక్షిత విడిపోకూడదని, చిరకాలం కలిసుండాలని, వారికి ఒక పాప

# గిఫ్ట్ ఇచ్చిన ‘టోస్టర్’ కోసం నానా పాట్లు.. ఆసక్తికరంగా రాజ్‌కుమార్ రావు కొత్త సినిమా ట్రైలర్




బాలీవుడ్ నటుడు రాజ్‌కుమార్ రావు, సాన్యా మల్హోత్రా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సరికొత్త చిత్రం ‘టోస్టర్’ (ఒఝర్‌వతీ). ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ లో నేరుగా విడుదల కాబోతున్న ఈ సినిమా నుంచి ట్రైలర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ఈ ట్రైలర్ చూస్తుంటే.. సినిమా అంతా భార్యాభర్తలు, ఒక టోస్టర్ చుట్టూ తిరగబోతున్నట్లు అర్థమవుతోంది. సినిమాలో రాజ్‌కుమార్ రావు విపరీతమైన పిసినారివాడిగా కనిపించబోతున్నాడు. డబ్బును చాలా జాగ్రత్తగా, లెక్కలు చూసుకుని మరీ ఖర్చు పెడుతుంటాడు. ఈ క్రమంలోనే ఒక పెళ్లికి వెళ్లిన రాజ్.. ఆ కొత్త జంటకు ఒక ‘టోస్టర్’ను బహుమతిగా ఇస్తారు. అయితే అనుకోని కారణాల వల్ల ఆ పెళ్లి క్యాన్సిల్ అవుతుంది. దాంతో తాను గిఫ్ట్‌గా ఇచ్చిన టోస్టర్‌ను ఎలాగైనా వెనక్కి తెచ్చుకోవాలని ఆ పెళ్లి వారి ఇంటికి వెళ్తాడు. ఆ తర్వాత ఆ టోస్టర్ అతనికి దొరికిందా లేదా? ఆ చిన్న వస్తువు కోసం రాజ్ పడిన పాట్లు, చేసిన సాహసాలు ఏంటి? అనేదే ఈ సినిమా కథ.ఈ చిత్రంలో రాజ్‌కుమార్ రావు, సాన్యా మల్హోత్రాతో పాటు అభిషేక్ బెనర్జీ, ఉపేంద్ర లిమాయే, జితేంద్ర జోషి, సీమా పహ్వా మరియు ప్రముఖ కొరియోగ్రాఫర్ ఫరా ఖాన్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు వివేక్ దాస్ చౌదరి దర్శకత్వం వహించగా. ఈ చిత్రాన్ని రాజ్‌కుమార్ రావు మరియు ఆయన సతీమణి పత్రలేఖ సంయుక్తంగా తమ స్వంత బ్యానర్‌పై నిర్మించడం విశేషం. ఈ క్రేజీ డార్క్ కామెడీ చిత్రం ఏప్రిల్ 15 నుండి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది.

# మృణాల్, అడివిశేష్‌లకు సంకెళ్లు, పోలీస్ వ్యాన్‌లో ఎంట్రీ.. ‘డెకాయిట్’ వినూత్న ప్రమోషన్స్




టాలెంటెడ్ హీరో అడివి శేష్, బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన క్రేజీ ప్రాజెక్ట్ ‘డెకాయిట్’ ఈ సినిమా ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రమోషన్స్ స్పీడ్ పెంచింది. తాజాగా ముంబైలో జరిగిన ఈ సినిమా హిందీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో చిత్రబృందం చేసిన ఒక వినూత్న ప్రయోగం ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

సాధారణంగా సినిమా ఈవెంట్లకు హీరో హీరోయిన్లు ఎంతో స్టైలిష్‌గా కార్లలో దిగుతారు. కానీ, ‘డెకాయిట్’ టీమ్ మాత్రం ట్రెండ్‌కు భిన్నంగా ప్లాన్ చేసింది. ఈ ఈవెంట్‌కు హీరోయిన్ మృణాల్ ఠాకూర్‌తో పాటు హీరో అడివి శేష్‌లను ఒక పోలీస్ వ్యాన్‌లో, చేతులకు సంకెళ్లు వేసి తీసుకువచ్చారు. బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ ఈ చిత్రంలో పోలీస్ పాత్రలో నటిస్తుండగా అతడే మృణాల్‌ని సంకెళ్లతో వ్యాన్ దింపి ఈవెంట్ వేదికపైకి నడిపించుకుంటూ తీసుకువెళ్లారు. మొదట ఇది చూసిన మీడియా ప్రతినిధులు, అభిమానులు ఒక్క సారిగా షాక్‌కు గురయ్యారు. అయితే సినిమా కథాంశం నేర ప్రపంచం, రివెంజ్ డ్రామా చుట్టూ తిరుగుతుండటంతో.. మూవీ థీమ్‌కు తగ్గట్టుగానే ఈ వెరైటీ పబ్లిసిటీ స్టంట్‌ను ప్లాన్ చేశారని తెలిసి అంతా ఊపిరి పీల్చుకున్నారు.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567